


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

బుధవారం 13 ఆగస్టు 2025

పేజీలు - 08


## అరెస్టులు.. ఉద్రిక్తతలు.. స్వల్ప ఘర్షణలతో

# ముగిసిన పోలింగ్




**పోలింగ్ శాతం**

పులివెందుల 80 శాతంపైగా

ఒంటిమిట్ట 71 శాతం

- తెల్లవారు జామునే కడప ఎంపీ అవినాష్ రెడ్డి అరెస్ట్ నాటకీయ పరిణామాల మధ్య ఎర్రగుంట్లకు తరలింపు..
- ఎస్వీ సతీష్‌రెడ్డి, ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి కూడా హౌస్ అరెస్ట్
- పోలింగ్ ప్రారంభమైనప్పటి నుంచే పులివెందులలో హైటెన్షన్
- వైసీపీ అభ్యర్థి హేమంత్‌రెడ్డి ఇంటి చుట్టూ బయటి వ్యక్తులు
- ఎస్పీకి ఫిర్యాదు.. ప్రత్యేక బృందాన్ని పంపిన ఎస్పీ
- నల్లపురెడ్డిపల్లి, యర్రబల్లి, కొత్తపల్లి, తుమ్మలపల్లి వంటి ప్రాంతాల్లో బయటి వ్యక్తుల ఓటింగ్?
- కానేపల్లెలో టీడీపీ కార్యకర్తల వాహనంపై వైసీపీ శ్రేణుల దాడి.. కారు ధ్వంసం.. స్వల్ప ఉద్రిక్తత

కడప బ్యూరో - మేజర్‌న్యూస్

రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం కలిగిస్తున్న పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికలు అరెస్టులు.. సవాళ్ళు.. ఉద్రిక్తతల మధ్య ప్రశాంతంగా ముగిశాయి. చెదురుముదురు ఘటనలు మినహా చెప్పుకోతగ్గ ఘర్షణలను పోలీసులు నివారించగలిగారు. అయితే పోలింగ్ ప్రారంభమైనప్పటి నుంచి పులివెందులలో హైటెన్షన్ వాతావరణం చోటు చేసుకుంది. ఎప్పుడు ఎం జరుగుతుందోనన్న ఆందోళన ప్రతి ఒక్కరిలో స్పష్టంగా కనిపించింది. కడప ఎంపీ వైయస్.అవినాష్‌రెడ్డిని తెలవారు జామునే పోలీసులు అరెస్టు చేశారు. ఆయనను ఎర్రగుంట్ల పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పోలీస్ చర్యలపై ఎంపీ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే ఎంపీని అరెస్టు చేసిన విధానంపై సర్వత్రా నిరసన వ్యక్తం అవుతోంది. అదేవిధంగా వైసీపీ ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్‌కుమార్ రెడ్డిని వేంపల్లిలోని ఆయన స్వగృహంలోనే హౌస్‌అరెస్టు చేశారు. ఇక టీడీపీ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డిని కూడా హౌస్‌ఆరెస్టు చేశారు. అయితే పులివెందుల వైసీపీ అభ్యర్థి తుమ్మల హేమంత్‌రెడ్డిని కూడా కొంత సేపు పోలీసులు హౌస్ అరెస్టు చేసి భయటకు పంపకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. ఆయన ఇంటి చుట్టూ కొంత మంది బయటివ్యక్తులు కాపుకాయడంతో ఆయన నేరు ఎస్పీకి ఫిర్యాదు చేశారు. కానేపల్లెలో టీడీపీ కార్యకర్తలపై వైసీపీ సానుభూతి పరులు దాడి చేసి కారు ధ్వంసం చేశారు. అదేవిధంగా కణంపల్లిలో పోలీసులు, స్థానికుల మధ్య వాగ్వాదం జరిగింది. తమ ఓటు హక్కును వినియోగించుకోకుండా పోలీసులు అడ్డుకుంటున్నారని గ్రామస్తుల ఆగ్రహం వ్యక్తం చేశారు. కొంత మంది గ్రామస్థులు తాము ఓటు హక్కు వినియోగించుకునేందుకు సహకరించాలని పోలీసుల కాళ్ళపై పడటం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.




2లో

### మా ఓటు వేయనీయండయ్యా..

**పోలీసుల కాళ్ళు పట్టుకున్న ఓటర్లు**

పులివెందుల మండలం కనంపల్లిలో గ్రామస్తులను పోలీసులు అడ్డుకోవడంతో తమను ఓటు వేయనివ్వండంటూ ఓటర్లు పోలీసుల కాళ్లు పట్టుకుంటున్నారు. మమ్మల్ని ఆపకండయ్యా.. మా ఓటు మమ్మల్ని వేయనీయండయ్యా.. అంటూ అభ్యర్థించారు. అయినా పోలీసులు కనికరించలేదు. ఈ క్రమంలో ఇతర గ్రామాల వ్యక్తులు వచ్చి ఓట్లు వేస్తున్నారని.. దగ్గరుండి పోలీసులే రిగ్గింగ్ చేయిస్తున్నారంటూ స్థానికులు మండిపడ్డారు.

## ఎర్రగుంట్లలో ఉద్రిక్తత ...

# ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి భైఠాయింపు

- ఎర్రగుంటలో వైఎస్ఆర్సిపి శ్రేణులు భారీ ఎత్తున నిరసన
- మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మూల సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో బైటాయింపు
- ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అక్రమ అరెస్టు నిరసన వైసిపి కార్యకర్తలు

ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్: పులివెందుల ఉప ఎన్నికల జరుగుతున్న నేపథ్యంలో కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అరెస్టు చేసి ఎర్రగుంట్ల మీదుగా వస్తున్న విషయం తెలుసుకొని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్ రెడ్డి అధ్వర్యంలో వైఎస్ఆర్ సీపీ కార్యకర్తలు నాలుగురోడ్ల కూడలిలో అడ్డుకున్నారు. ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ..మిగతా 2వపేజీలో




### పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన

# కలెక్టర్ చెరుకూరి శ్రీధర్



3లో

### పులివెందుల జడ్పీటీసీ

# ఎన్నికల్లో విజయం మాదే

జడ్పిటిసి అభ్యర్థి మా రెడ్డి లతా రెడ్డి



8లో

### నా ఓటు నేన్ను వేసుకోకుండా

# టీడీపీ గూండాలు అడ్డుకున్నారు

పులివెందుల వైయస్ఆర్‌సీపీ జడ్పీటీసీ అభ్యర్థి హేమంత్‌రెడ్డి



2లో

సూర్య
www.suryaa.com
KADAPA కడప జిల్లా
బుధవారం 13 ఆగస్టు 2025

# ఎర్రగుంట్లలో ఉద్రిక్తత

(మొదటి పేజీ తరువాయి)



అక్రమ అరెస్టును నిరసిస్తూ పెద్ద ఎత్తున కార్యకర్తలు నిరసన కార్యక్రమం చేపట్టారు ఎలాంటి ముందస్తు నోటీసు లేకుండా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిని ఏ విధంగా అరెస్టు చేస్తారంటే మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే వైయస్ అవినాష్ రెడ్డిని కారులో నుంచి దించాలన్నారు. తరువాత ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డిని మాజీ ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి నివాస గృహమైన నిడుజివ్వి గ్రామంలో తరలించారు.

### నిడుజివ్వి గ్రామానికి తరలి వచ్చినా వైఎస్ఆర్ సీపీ నేతలు..

ఈ విషయం తెలుసుకున్న వెంటనే మాజీ ఎమ్మెల్యేలు రఘురామిరెడ్డి, రాచమల్లు ప్రసాద్ రెడ్డి, కడప మేయర్ సురేష్ బాబు, కమలాపురం వైఎస్ ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జ్ రామాంజుల రెడ్డి, వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర నాయకులు రెడ్యెం వెంకట సుబ్బారెడ్డి బద్వేల్ ఎమ్మెల్యే సుధాలు తరలి వచ్చారు. వీరందరికీ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్ రెడ్డి స్వాగతం పలికారు. ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి అక్రమ అరెస్టు నిరసిస్తూ వారందరూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం జమ్మలమడుగు నియోజకవర్గం నుంచి నిడుజివ్వి గ్రామానికి నాయకు కార్యకర్తలు చేరుకున్నారు.

### నిడుజివ్వి గ్రామం నుంచి ఎర్రగుంట్ల నాలుగు రోడ్లు కూడలి వరకు కాలినడకన ర్యాలీ

ఎర్రగుంట్ల మండలం నిడిజీవి గ్రామం నుంచి పెద్ద ఎత్తున ఎర్రగుంట్ల లోనే నాలుగు రోడ్ల కూడలి వరకు సుమారు నాలుగు కిలోమీటర్లు కాలినడకన నడిచి వచ్చారు. ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డితోపాటు మాజీ ఎమ్మెల్యేలు డాక్టర్ సుధీర్ రెడ్డి, రాచమల్లు ప్రసాద్ రెడ్డి, కడప మేయర్ సురేష్ బాబు, కమలాపురం నియోజవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ రామాంజులు రెడ్డి, బద్వేల్ ఎమ్మెల్యే సుధా, వైఎస్ఆర్సిపి రాష్ట్ర నాయకులు ఏపీ ఆర్టీసీ జోనల్ మాజీ చైర్మన్, రెడ్యేం వెంకట సుబ్బారెడ్డి, వ్యవసాయ శాఖ మాజీ రాష్ట్ర సలహాదారుడు తిరుపాల్ రెడ్డిలు రోడ్డుపైన బైఠాయించారు.

### పులివెందుల ఉప ఎన్నికల్లో ప్రజాస్వామ్యం ఖూని

ఎర్రగుంట్ల నాలుగు రోడ్ల కూడలిలో రోడ్డుపై బైఠాయింపు నిర్వహించిన అనంతరం ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ వైఎస్ ఆవినాష్ రెడ్డి మాట్లాడుతూ పులివెందుల ఉపఎన్నికలో బేయట వ్యక్తులు వచ్చి అధికంగా దొంగ ఓట్లు వేశారన్నారు. పులివెందుల ఎన్నికకు సంబంధించి న్యాయపోరాటం చేస్తామన్న జమ్మలమడుగు, కమలాపురం నియోజకవర్గాల నుంచి టిడిపి గుండాలు వచ్చి దొంగ ఓట్లు రిగ్గింగ్ చేశారన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌ల డైరెక్షన్లో పులివెందుల ఉప ఎన్నికల్లో టిడిపి గుండాలు హల్చల్ చేశారని ధ్వజమెత్తారు. పులివెందుల ఎన్నికలలో ప్రజాస్వామ్యం ఖూని బ్లాక్ డేగా అని అన్నారు. మహిళా ఓటర్లన్నీ చూడకుండా బీటెక్ రవి తమ్ముడు భరత్ రెడ్డి మహిళలపై అమానుషంగా దాడి చేశారన్నారు. మా ఏజెంట్లను అభ్యర్థులను ఓటు వేయడానికి , ఇళ్ల నుంచి బయటకి పంపకుండా పోలీసులు అడ్డుకున్నారన్నారు. టిడిపి గుండాలు ఓటర్ల స్లిప్పులు లాక్కొని పోలింగ్ బూత్లలో దొంగ ఓట్లు వేశారన్నారు. టిడిపి గుండాల దౌర్జన్యాలతో దాడులతో జరిగిన ఎన్నికలను వీటిని ఎన్నికలు అంటారా అని సూటి ప్రశ్న వేశారు. టిడిపి ఎమ్మెల్యేలు ఆదినారాయణ రెడ్డి, చైతన్య రెడ్డిలతోపాటు భూపేష్ రెడ్డిల ఆధ్వర్యంలో టీడీపీ గుండాలు రెచ్చిపోయారు అని అన్నారు. పులివెందుల ఉప ఎన్నికల్లో ప్రతి పోలింగ్ బూత్ వద్ద 600 మందికి పైగా టిడిపి గుండాలు మొహరింపు చేశారన్నారు. ఇలాంటి చెత్త ఎన్నికలను ఎవరైనా చూశారా అంటూ ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు. పులివెందుల ఉప ఎన్నికపై హైకోర్టుకు పోయి న్యాయపోరాటం చేస్తామంటున్న ఎంపీ అవినాష్ రెడ్డి అన్నారు. కేంద్ర బలగాల ఆధ్వర్యంలో పులివెందుల రీపోలింగ్ నిర్వహించాలన్నారు. పులివెందుల ఉప ఎన్నిక రద్దు చేసేంతవరకు న్యాయపోరాటం ఆగదన్నారు.



# అరెస్టులు.. ఉద్రిక్తతల.. స్వల్ప ఘర్షనలతో ముగిసిన పోలింగ్





**కడప బ్యూరో-మేజర్‌న్యూస్:** రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ మంగళవారం ఉదయం 7 గంటలకే ప్రారంభమైంది. పోలింగ్ ప్రారంభమైనప్పటి నుంచి పులివెందులలో టెన్షన్ వాతావరణం చోటు చేసుకుంది. వైసీపీ ఎజెంట్లను పోలింగ్ బూతుల్లోకి రాకుండా టీడీపీ అడ్డుకుంటోందని, వారికి పోలీసులు కూడా సహకరిస్తున్నారని వైసీపీ ఆరోపించింది. ఈ పరిస్థితిని చక్కదిద్దేందుకు ప్రయత్నించేందుకు వైసీపీ నేతలకు అవకాశం లేకుండా పోయింది. తెల్లవారు జామున 5 గంటలకే కడప ఎంపీ వైయస్.అవినాష్‌రెడ్డి స్వగృహాన్ని పోలీసులు చుట్టుముట్టారు. అరెస్టు చేస్తున్నట్లు చెప్పారు. హౌస్ అరెస్టు చేస్తారని భావించినప్పటికీ ఆయనను బయటకు తరలించే ప్రయత్నం చేశారు. దీంతో అరెస్ట్ సమయంలో పోలీసులతో వైఎస్ అవినాష్ రెడ్డి వాగ్వాదానికి దిగారు. తాను తీవ్ర జ్వరంతో బాధపడుతున్నానని, ఇంట్లోనే ఉంటానంటూ చెప్పినా పోలీసులు వినలేదు. బలవంతంగా ఇంట్లో నుంచి బయటకు లాక్కొచ్చారు. ఈ క్రమంలో ఇంటి బయటే ఆయన బైఠాయించగా.. ఈ విషయం తెలిసి అభిమానులు, పార్టీ కార్యకర్తలు భారీగా అక్కడికి చేరుకున్నారు. అవినాష్ అరెస్టును అడ్డుకునేందుకు ప్రయత్నించగా పోలీసులు వాళ్లనూ లాగి పడేశారు. ఈ క్రమంలో ఆయన ఇంటి ఆవరణలో తీవ్ర ఉద్రికత్తత చోటుచేసుకుంది. ఆపై చెప్పులు కూడా వేసుకోనివ్వకుండా అవినాష్ రెడ్డిని బలవంతంగా పోలీస్ వాహనంలో ఎక్కించారు. అరెస్ట్ సమయంలో అక్కడే ఉన్న మీడియాతో ఆయన మాట్లాడారు.. ఎన్నికలు జరిపే విధానం ఇదేనా?. కేవలం వైఎస్సార్‌సీపీ ఏజెంట్లను టార్గెట్ చేసి టీడీపీ వాళ్లు దాడులు చేస్తున్నారు. మా కార్యకర్తలను వదలడం లేదు. పోలీసులు వారికే అనుకూలంగా వ్యవహరిస్తున్నారు. దాడులు ఆపాల్సిన పోలీసులు నన్ను అడ్డుకుంటున్నారు. ఇంతదారుణమైన పరిస్థితి మునుపెన్నడూ చూడలేదు" అని అన్నారాయన. అనంతరం ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిని ఎర్రగుంట్ల పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. దీంతో అక్కడ వైసీపీ శ్రేణులు పోలీస్ వాహనాలను అడ్డుకోవడంతో ఎంపీని విడిచిపెట్టారు. దీంతో అవినాష్ ఎర్రగుంట్ల పీఎస్ నుంచి మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ఇంటికి చేరుకున్నారు.

### నేతల అరెస్టులు...

ఎంపీ అవినాష్ ఆరెస్టు క్రమంలోనే శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలుగకుండా పోలీసులు ముందస్తు అరెస్టులు చేపట్టారు. పులివెందులలో టీడీపీ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డిని పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. తనపై ఎటువంటి పోలీస్ రికార్డు లేదని, కేసులు లేవని ఎందుకు అరెస్టు చేస్తున్నారని ఎమ్మెల్సీ పోలీసులను ప్రశ్నించారు. అదేవిధంగా వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్‌కుమార్ రెడ్డిని వేంపల్లిలో హౌజ్ అరెస్ట్ చేశారు. ఆయనను కూడా పోలింగ్ ముగిసే వరకు బయటకు కదలనివ్వలేదు.

### డీఐజీ కోయ ప్రవీణ్ పర్యవేక్షణ..

పులివెందులలో మొత్తం సమస్యాత్మక కేంద్రాలు కావడంతో స్పెషల్ పార్టీలు ఏర్పాటు చేసినట్లు డీఐజీ కోయప్రవీణ్ వెల్లడించారు. ఆయనే స్వయంగా పర్యవేక్షించారు. కడప ఎస్పీ ఈజీ అశోక్‌కుమార్ కూడా నేరుగా పోలింగ్ కేంద్రాలను పరిశీలించి ఎటువంటి ఘర్షణలు తలెత్తకుండా సిబ్బందికి సూచనలు చేశారు. కాగా, కడప ఎస్పీ ఆధ్వర్యంలో 6 చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. జిల్లా సరిహద్దులో అద్దాలమర్రి బాట చెక్ పోస్టు, అనుగంపల్లె, పార్నపల్లె వద్ద చెక్‌పోస్టు ఏర్పాటు చేశారు. అలాగే కనంపల్లె, నల్లగొండుగారిపల్లె, రాయలాపురం, చందమామ దాబా, అలవలపాడు రోడ్డుసర్కిల్, ఎర్రపల్లి వద్ద చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి వాహనాలు తనిఖీ చేశారు. కానీ బయటి వ్యక్తులు పులివెందుల జడ్పీటీసీ పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద బయటివ్యక్తులే ఎక్కువగా కనిపించారు.

### ఆ నాలుగు గ్రామాల్లో యధేశ్ఛగా..

నల్లపురెడ్డిపల్లిలో యథేచ్ఛగా రిగ్గింగ్ జరిగినట్లు వైసీపీ ఆరోపిస్తోంది. తమ పార్టీ ఏజెంట్లను బయటకు నెట్టేసిన టీడీపీ వారు విచ్చలవిడిగా రిగ్గింగ్‌కు పాల్పడ్డారని వైసీపీ నాయకులు చెబుతున్నారు. ఈ బూత్‌లో బయటి వ్యక్తులు ఓట్లు వేశారని, గ్రామస్థుల స్లిప్పులు బలవంతంగా లాక్కుని వారే ఓటు వేశారని చెబుతున్నారు. ఆర్.తుమ్మలపల్లిలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి హేమంత్‌ని కూడా ఓటు వేయనివ్వకుండా కొంత మంది టీడీపీ వ్యక్తులు, బయటి వ్యక్తులు కాపాల కాస్తున్నారని వీడియో తీసి ఎస్పీ ఈజీ ఆశోక్‌కుమార్‌కు ఫోన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. తమ ఇంటికి సమీపంలోనే కాపు కాస్తు తనపై దాడి చేసేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. గ్రామంలోని రెండు పోలింగ్ బూత్‌లను టీడీపీ నేతలు స్వాధీనం చేసుకున్నారని హేమంత్ తెలిపారు. కర్రలు, రాడ్‌లతో ఓటర్లను భయపెడుతున్నారు. దాడులు చేస్తున్నా పోలీసులు చోద్యం చూస్తున్నారు. ఏజెంట్లను పోలింగ్ కేంద్రాల్లోకి వెళ్లనీయడం లేదు. అదేవిధంగా తన గన్‌మెన్‌ని ఉన్న పళంగా మార్చేసి తన కదలికలు తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన తెలిపారు. దీంతో ఎస్పీ స్వయంగా జోక్యం చేసుకుని ప్రత్యేక బృందాన్ని హైమంత్‌కు ఏర్పాటు చేశారు. ఓటు హక్కు వినియోగించుకునేందుకు తాము సహకరిస్తామని పోలీసులు కోరారు. ఇక ఈ.కొత్తపల్లిలో రెండు పోలింగ్ బూత్‌లలో వివాదం చోటుచేసుకుంది. టీడీపీ ఓటర్లను తప్ప మిగతా వారిని ఓటు వేయడానికి టీడీపీ నేతలు అనుమతించడం లేదని, ఓటు వేయడానికి వెళ్లిన వారిని తిరిగి పంపించేసినట్లు వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు. ఓటు వేయడానికి ఉదయాన్నే పోలింగ్ బూత్ దగ్గరికి వెళ్ళాము.. దౌర్జన్యంగా వెనక్కి పంపించేశారని కొంత మంది ఓటర్లు మీడియా ముందు వాపోయారు. ఈ బూత్ సమీపంలో కూడా బయట ప్రాంతాల నుంచి వచ్చిన వారే ఎక్కువగా కనిపించారు.

యర్రబల్లి గ్రామంలోనూ ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఓటుహక్కు వినియోగించుకునేందుకు వెళ్తున్న వారిని కొంత మంది బయటి వ్యక్తులు అడ్డుకుంటున్నారని టీడీపీ –వైసీపీ నేతల మధ్య తోపులాట జరిగింది. మాటామాటా పెరిగి ఘర్షణ వాతావరణం నెలకొనడంతో పోలీసులు ఇరుపార్టీల వారిని చెదరగొట్టారు. అదేవిధంగా కానేపల్లెలో టీడీపీ కార్యకర్తలపై వైసీపీ సానుభూతి పరులు దాడి చేశారు. ఈ దాడిలో టీడీపీ వారికి చెందిన కారు ధ్వంసమైంది.

### ఓటు మమ్మల్ని వేయనీయండయ్యా... పోలీసుల కాళ్లు పట్టుకున్న పులివెందుల ఓటర్లు

పులివెందుల మండలం కనంపల్లిలో గ్రామస్తులను పోలీసులు అడ్డుకోవడంతో తమను ఓటు వేయనివ్వండంటూ ఓటర్లు పోలీసుల కాళ్లు పట్టుకుంటున్నారు. మమ్మల్ని ఆపకండయ్యా.. మా ఓటు మమ్మల్ని వేయనీయండయ్యా.. అంటూ అభ్యర్థించారు. అయినా పోలీసులు కనికరించలేదు. ఈ క్రమంలో ఇతర గ్రామాల వ్యక్తులు వచ్చి ఓట్లు వేస్తున్నారని.. దగ్గరుండి పోలీసులే రిగ్గింగ్ చేయిస్తున్నారంటూ స్థానికులు మండిపడ్డారు. అదే క్రమంలో తమనూ ఓటేయకుండా అడ్డుకుంటున్నారంటూ పులివెందుల మండలంలోని నల్లపురెడ్డిపల్లి, కొత్తపల్లి, తుమ్మలపల్లి, యర్రబల్లి వంటి గ్రామాల్లో పలువురు మహిళా ఓటర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఇళ్లలోకి దూరి కొందరు పోలీసులే మమ్మల్ని బెదిరించారు. మీ ఇంట్లో మగవారు ఎటు వెళ్లారు?.. అంటూ గదమాయించారు. మా చేతుల్లోని ఓటర్ స్లిప్పులను లాక్కున్నారు. ఓటేయడానికి వెళ్తే ఇక అంతే సంగతులు అంటూ బెదిరించారు అంటూ కొందరు వాపోయారు. వందల మంది స్థానికేతర రౌడీలు తమ ఓట్లను వేస్తున్నారని కొందరు ఆవేదన వ్యక్తం చేయడం గమనార్హం.

నా ఓటు నేను వేసుకోవద్దా?

### పులివెందుల వైయస్ఆర్‌సీపీ జెడ్పీటీసీ అభ్యర్థి హేమంత్‌రెడ్డి



నా ఓటు కూడా నేను వేసుకోకుండా టీడీపీ గూండాలు అడ్డుకుంటున్నారని, ఓటర్లను భయపెడుతున్నారంటూ పులివెందుల వైయస్ఆర్‌సీపీ జడ్పీటీసీ అభ్యర్థి హేమంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓటర్లపై టీడీపీ గూండాలు దాడులు చేస్తున్నా కానీ పోలీసులు చోద్యం చూస్తున్నారంటూ మండిపడ్డారు. ఉప ఎన్నిక తీరుపై మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు "నా ఇంటి చుట్టూ టీడీపీ గూండాలు మోహరించారు. కర్రలు, రాడ్‌లతో ఓటర్లను భయపెడుతున్నారు. ఏజెంట్లను పోలింగ్ కేంద్రాల్లోకి వెళ్లనీయడం లేదు" అంటూ హేమంత్‌రెడ్డి నిప్పులు చెరిగారు.





# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్

### ఎటువంటి అవాంఛనీయ కార్యక్రమాలు జరగకుండా అధికారులకు సూచనలు

### ఓటర్లు ప్రశాంత వాతావరణంలో ఓటు వినియోగించుకోవాలి



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందుల మండల పరిధిలో జరుగుతున్నటువంటి జడ్పిటిసి ఎన్నికల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ చెరుకూరు శ్రీధర్, జిల్లా ఎస్పీ అశోక్ సంబంధిత అధికారులు పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా పులివెందుల మండల పరిధిలో నలపరెడ్డిపల్లి నల్లగొండ వారి పల్లి కొత్తపల్లి తదితర పోలింగ్ కేంద్రాలకు కలెక్టరు సంబంధిత అధికారులు వెళ్లి పరిశీలిస్తూ ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ కార్యక్రమాలకు జరగకుండా పోలీస్ సిబ్బంది సంబంధిత అధికారులు పరిశీలిస్తూ గ్రామ ప్రజలు తమ ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో వేసుకునే విధంగా సహకరించాలని అధికారులకు పలు సూచనలు సలహాలు అందించారు. అనంతరం పత్రిక విలేకరులతో కలెక్టర్ మాట్లాడుతూ జరుగుతున్న జడ్పిటిసి ఎన్నికలు సజావుగా జరుగుతున్నాయని రెండు మూడు చోట్ల కొన్ని ఇబ్బందులు జరిగినప్పటికీ సర్దుబాటు చేసి ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకునే విధంగా చర్యలు చేపట్టడం జరిగిందని గ్రామ ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఓటు వేసుకునే విధంగా అధికారులు ప్రతి ఒక్కరు పని చేస్తున్నారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలింగ్ కేంద్రాల సిబ్బంది పోలీస్ సిబ్బంది ఓటర్లు తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రతతోనే నులి పురుగులను అరికట్టవచ్చు




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** పరిశు భ్రతతోనే నులి పురు గులను అరికట్టవచ్చని ఉప జిల్లా వైద్య,ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ గీత తెలిపారు. మం గళవారం ఆమె స్థానిక రామే శ్వరం మున్సిపల్ హైస్కూల్, బొల్లవరం అంగన్వాడీ కేంద్రం నందు జాతీయ నులిపురుగుల దినం సందర్భంగా నులిపురుగుల నిర్మూలన గురించి అవగాహన కల్పించి, విద్యార్థులకు ఆల్బుండజోల్ మాత్రలు వేశారు. అనంతరం ఆమ మాట్లాడుతూ నులిపురుగుల నిర్మూలన కోసం ప్రతి అంగ న్వాడీ కేంద్రం, ప్రభుత్వ, ప్రైవేట్ స్కూల్స్,కాలేజీల నందు వున్న 1 నుండి 19 సంవత్సరాల వరకు పిల్లలందరికి ఆల్బుండజోల్ మాత్రలు వేస్తారని, ఈ మాత్ర లు వేసుకోవటం వలన నులిపురుగుల రాకుండా చేస్తాయని, నులిపురుగులు సోకిన పిల్లలు, కిషోర బాలలు వివిధ ప్రమాదకరమైన ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటారని అవేంటంటే రక్తహీనత, పోషకాల లోపం, ఆకలి మందగిం చడం, కడుపు నొప్పి, వికారం, వాంతులు, విరేచనాలు, బరువు తగ్గడం మొదలగునవని తగ్గిపోతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికా రులు డాక్టర్ మౌనిక, డాక్టర్ హిమబిందు, డిప్యూటి హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, శోభారాణి, సి ఓ సుబ్బారెడ్డి ఏ యన్ యం, ఆశ మరియు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతాం



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ :** ఐక్య విద్యార్థి దినోత్సవం సంద ర్భంగా బ్రహ్మంగారిమఠం మండ లంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వద్ద ఎస్ ఎఫ్ఐ ఆధ్వర్యంలో కామ్రేడ్ అర వింద్ అధ్యక్షతన జెండాను మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గండి సునీల్ కుమార్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సునీల్ అరవింద్ రాజశేఖర్ లు మాట్లాడుతూ... స్వాతం త్ర పోరాట ఉద్యమంలో విద్యార్థుల పోరాటాలు చాలా కీలకమైనవని, స్వా తంత్ర పోరాటంలో ఎంతోమంది విద్యార్థులు అమరులయ్యారు. బ్రిటిష్ వాళ్ల పాలన నుండి దేశ స్వాతంత్ర విముక్తి కోసం దేశ ప్రజలతోపాటు విద్యార్థులు కూడా పాల్గొని దేశ స్వాతంత్రం సాధించుకో గలిగారు. ప్రభుత్వం విద్యార్థుల పక్షాన విద్యార్థి సంఘాల పక్షాన ఉండాలని లేనిపక్షంలో పోరాటాలు శ్రీకారం చుడతారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రమేష్, వీర, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** నులి పురుగుల భారి నుండి రక్షణకు ఆల్బెం డజోల్ మాత్రలు తప్పనిసరి అని మాజీ శాసనమండలి సభ్యులు డాక్టర్ బచ్చల పుల్లయ్య తెలిపారు. సర్వోదయ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్ మెంట్ సొసైటీ (సిర్డ్స్) ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగం గా మంగళవారం పట్టణంలోని వై.వి.ఎస్. గర్ల్స్ హైస్కూల్ నందు బాలికలకు ఆల్బెండజోల్ మాత్రలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనమండలి సభ్యులు డాక్టర్ బచ్చల పుల్లయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్క బాల బాలికలు ఆల్బెండజోల్ మాత్రలు తీసుకొని చదువుపై ఏకాగ్రతను, నేర్చుకునే సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని తెలియజేశారు. వైద్యాధికారిణి నల్లబల్లి. హిమబిందు మాట్లాడుతూ ఈ ఆల్బెండజోల్ మాత్రలు నమిలి మింగడం వలన రక్తహీనతను, పోషకాహార లోకమును, ఆకలి మందగించము, నీరసము, కడు పునొప్పి నివారించటం, వికారము, వాంతులు, బరువు తగ్గడం, జ్ఞాపక శక్తి లేకపోవడం వంటి వ్యాధులను నివారించవచ్చునని వివరించారు. డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ శోభారాణి మాట్లాడుతూ హ్యాండ్ వాష్ గురించి తెలియజేశారు. సిర్డ్స్ ప్రెసిడెంట్ ఎం.వి. సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఆల్బెండ జోల్ మాత్రలు వేసుకుని అందరూ ఆరోగ్యంగా ఉండి బావి భవిష్యత్తులో మంచి ప్రయోజకులు కావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు విజయభాస్కర్, ఉపాధ్యాయులు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, బాలికలు పాల్గొన్నారు.

# వ్యక్తిగత పరిశుభ్రత తప్పనిసరి

### విద్యార్థులకు నులి పురుగుల నివారణపై అవగాహన

### జాతీయ నుల పురుగుల దినోత్సవంలో – డాక్టర్ జమాల్ బాషా




**వల్లూరు, మేజర్‌న్యూస్ :** ప్రతి ఒక్కరికి వ్యక్తిగత పరిశుభ్రత ముఖ్యమని ఎన్ డిడి రాష్ట్ర పర్యవేక్షణ జోనల్ మలేరియా అధికారి డాక్టర్ జమాల్ బాషా అన్నారు, మంగళవారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా వల్లూరు మండల పరిధిలోని గంగాయపల్లి ఏపీ మోడల్ స్కూల్ లో విద్యార్థిని విద్యార్థులకు నూలిపురుగుల నివారణపై అవగాహన కల్పించి వల్లూరు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఫణీంద్ర, ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సురేష్ బాబు, ఆర్ బి ఎస్ కే ప్రోగ్రాం మేనేజర్ నవీన్ కుమార్ లతో కలిసి ఆల్బెండజోల్ మాత్రలు వేసిన డాక్టర్ జమాల్ బాషా, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య పరంగా చిన్నపిల్లల్లో కనిపించే నూలుపురుగుల పోషకాహార లోపానికి దారితీస్తాయి చదువులో ఆసక్తి తగ్గించడంతోపాటు శారీరక ఎదుగుదలపై ప్రభావం చూపుతాయన్నారు, అందువల్ల ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు, ఒకటి నుంచి రెండు సంవత్సరాల లోపు ఉన్న పిల్లలకు 200 గ్రాములు, మూడు నుండి 19 సంవత్సరాల లోని వారికి 400 గ్రాములు ఆల్బెండజోల్ మాత్రలు వేయాలన్నారు, వ్యక్తిగత పరిశుభ్రతలో గోర్లు కత్తరించుకోవడం, భోజనానికి ముందు, మల విసర్జన తర్వాత, చేతులు శుభ్రంగా సబ్బుతో కడుక్కోవాలి అన్నారు, కాళ్లకు చెప్పులు ధరించడం, బహిరంగ ప్రదేశాలలో మలవిసర్జన చేయకుండా మరుగుదొడ్లను వాడటం మంచిదన్నారు, జిల్లా ఆర్ బి ఎస్ కే పి ఓ డాక్టర్ ఎస్ రమేష్, టి.వెంకటరమణ, డిపిఓ ఆర్ కె ఎస్ కే రామమూర్తి నాయక్, సోషల్ వర్కర్, ఆర్‌బిఎస్‌కే, పి సునీల్, ఎవిడెన్స్ యాక్షన్ టీం ఎన్ డి.డి, వైద్య ఆరోగ్య తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఏఐఎస్ఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**మైదుకూరు, మేజర్‌న్యూస్ :** అఖిల భారత విద్యార్థి సమైక్య 90వ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా మైదుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం ఏఐఎస్ఎఫ్ నాయకులు ఎస్.శంకర్, జి.ప్రసాద్ ఆధ్వర్యంలో ఏఐఎస్ఫ్ ఉమ్మడి కడప జిల్లా మాజీ ఆర్థిక కార్యదర్శి పోతిరెడ్డి భాస్కర్ ఆవిష్కరించారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి.శ్రీరా ములు కేక్ కట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లా డుతూ 1936 ఆగస్టు 12న ఏఐఎస్ఎఫ్ బిబురుద్దీన్ తాబ్జీ, ప్రేమ్ నారాయణ భార్గవ్ నాయకత్వంలో ఆవిర్భవించిన ఏఐఎస్ ఫ్ నాడు స్వతంత్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించి బ్రిటిష్ వారిని భారతదేశం నుండి వెళ్లిపోయే విధంగా, భారతదేశానికి స్వాతంత్రం రావడానికి ఏఐఎస్ఎఫ్ ప్రముఖ పాత్ర వహిం చిందని, స్వాతంత్ర అనంతరం విద్యార్థులందరూ చదువుకునే దానికి సౌకర్యా లు కల్పించాలని ఏఐఎస్ఎఫ్ ఎన్నో పోరాటాలు చేసిందని, చదువుతూ పోరా డు – చదువుకై పోరాడు, శాంతి, అభ్యుదయం, శాస్త్రీయ సోషలిజం నినాదా లను ముందుకు తీసుకెళుతూ ఇంద్ర కుమార్ గుజ్రాల్ ప్రధానమంత్రిని, వి.వి.గిరి రాష్ట్రపతిని, ఎందరో ముఖ్యమంత్రులను, గొప్ప కమ్యూనిస్టు నాయ కులను అందించిన విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ యని, నేటితరం విద్యార్థులు చదువుతోపాటు సామాజిక అవగాహనను పెంపొందించుకోవాలని, అలా పెంపొందించుకోవాలంటే ఏఐఎస్ఎఫ్ లో విద్యార్థి నాయకుడిగా పనిచేస్తేనే అలాంటి అవగాహన వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు టి. వరుణ్, ఎం. జోష్ కుమార్, విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొ నడం జరిగింది.

## మా ఓటు హక్కు మాకు కల్పించండి

### మా ఓటు హక్కు వినియోగించుకోలేదు అని ఎంపీపీ ఆవేదన




**పులివెందుల, మేజర్ న్యూస్:** పులివెందుల రూరల్ మండలం జ డ్పిటిసి ఎన్నికల సంబం ధించి అచ్చవెల్లి, ఎర్రి పల్లె, కనంపల్లి మరియు ఇతర గ్రామస్తులు తమ కు రాజ్యాంగం కల్పిం చిన ఓటు హక్కును విని యోగించుకోలేక పోయా మని దీని కారణం టీడీపీ నాయకులు, పోలీసులు అడ్డుకున్నారని వారి ఓటు హక్కును వేరొక ఉరినుంచి వచ్చిన వ్యక్తులు దొంగ ఓట్లు వేశారని తమగోడును ఎంపీ అవినాష్ రెడ్డి కి విన్నవించుకున్నారు. దానికి రుజువు గా వారి చేతి వెళ్లకు ఇంకు కూడా లేదని వారి చేతి వేళ్ళని ఎంపీ కి చూపించడం జరిగింది. దీని మీద ఆర్‌ఓకు, కలెక్టర్‌కి వినతి పత్రం ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. అలాగే ఎలక్షన్ కమిషన్ తిరిగి రీపోలింగ్ జరపాలని కోరారు.

## సున్నపురాళ్లపల్లి సొసైటీ చైర్మన్‌గా మల్లు గోపాల్ రెడ్డి నియామకం



**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్:** ఎర్రగుంట్ల పట్టణానికి చెందిన సీనియర్ పార్టీ నాయకుడు మల్లు గోపాల్ రెడ్డిని సున్నపరాలపల్లె సొసైటీ చైర్మన్ గా నియమిస్తూ జిల్లా ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సున్నపురాళ్లపల్లె సొసైటీ చైర్మన్‌గా నియామకమైన మల్లు గోపాల్ రెడ్డి మాట్లాడుతూ రైతుల అభివృద్ధి కోసం, వారి సంక్షేమ కోసం కృషి చేస్తానన్నారు. అలాగే తనపై నమ్మకం ఉంచి సున్నపురాళ్లపల్లి సొసైటీ చైర్మన్గా నియమించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, జమ్మలమడుగు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ భూపేష్ రెడ్డి, ఎర్రగుంట్ల మండల కూటమి ఇన్చార్జ్ మధుసూదరెడ్డి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# పోలీసుల అదుపులోకి ఇరువర్గాల పార్టీ నాయకులు

## వైసిపి జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి- టిడిపి ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి





**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందుల మండల పరిధిలో జరుగుతున్నటువంటి జడ్పిటిసి ఎన్నికల నేపథ్యంలో మంగళవారం వైఎస్ఆర్సిపి జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి మరియు టిడిపి ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకోవడం జరిగింది. వివరాలకు వెళితే మంగళవారం ఉదయం నాలుగు గంటలకు జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి తన నివాసం వద్ద నుండి పోలీసులు ఇంటి వద్దకు చేరుకొని ఎంపీ అవినాష్ రెడ్డిని పోలీసు అదుపులోకి తీసుకోవడం జరిగింది అనంతరం ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి తన నివాసం నుండి పోలీసులు అదుపులోకి తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి తన ఆరోగ్య పరిస్థితి బాగాలేదు నేను ఇంటి వద్దనే ఉంటాను ఎక్కడికి వెళ్ళను అని చెబుతున్న పోలీసులు బలవంతంగా అదుపులోకి తీసుకోవడం జరిగింది అదేవిధంగా ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి మేము జడ్పిటిసి ఎన్నికల ఎటువంటి అవాంఛనీయ కార్యక్రమాలు చేపట్టము మేము టిడిపి నాయకులను ఇంటి వద్దనే ఉంటామని ఎంత తెలిపినప్పటికీ పోలీసులు అదుపులోకి తీసుకోవడం జరిగింది. అనంతరం సాయంకాల సమయాన అటు ఎంపీ అవినాష్ రెడ్డిని ఇటు రాంగోపాల్ రెడ్డిని పోలీసులు వదిలివేయడం జరిగింది.

# పొలం పిలుస్తుంది కార్యక్రమంలో వరి, మినుము క్షేత్రస్థాయిలో పరిశీలన

### మండల వ్యవసాయ అధికారి ఎం.సరస్వతి



**కమలాపురం, మేజర్‌న్యూస్ :** కమలాపురం మరియు మీరాపురం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించిన మండల వ్యవసాయ అధికారి ఎం సరస్వతి ఈ కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయిలో వరి, మినుము పంటలను పరిశీలించడం జరిగింది. సహాయ వ్యవసాయ సంచాలకులు ఏవీ నరసింహారెడ్డి మాట్లాడుతూ రైతులకు వరి మరియు మినుము పంటలలో తీసుకోవలసిన చర్యలను రైతులకు వివరించడం జరిగింది. ఆరుతడి పంటగా వరిని సాగు చేయాలని ఈ విధంగా సాగు చేసినప్పుడు పెట్టుబడి తగ్గడమే కాకుండా అధిక దిగుబడి వస్తుందని తెలియజేశారు. వరి పొలంలో వరి నారు కొసలు తుంచి నాటినట్లయితే గుడ్డు దశ నుండి కాండం తొలుచు పురుగు ఉధృతని తగ్గించవచ్చని అదేవిధంగా కాలిబాటలు తప్పనిసరిగా ప్రతి రెండు మీటర్ల కి 30 సెంటీమీటర్లు చొప్పున తీసుకోవాలని దీని ద్వారా గాలి వెలుతురు మొక్కలకి బాగా అంది దోమపోటు ఉధృతిని తగ్గిస్తుందని పిలకలు అధికంగా ఏర్పడి మంచి దిగుబడి వస్తుందని తెలియజేశారు. విత్తన శుద్ధి తప్పనిసరిగా పాటించడం వలన మొదటి దశలో పంటలను ఆశించే పురుగులు మరియు తెగుళ్ల ఉధృతిని తగ్గించవచ్చని తెలిపారు.రసం పీల్చే పురుగుల ఉధృతిని తెలుసుకొనుటకు జిగురు అట్టలు ఒక ఎకరాకి 20 చొప్పున తెలుపు నీలము పసుపు రంగు అట్టలను అమర్చుకోవాలని తెలియజేశారు కొత్త రకాలను ఎంపిక చేసుకున్నప్పుడు మన ప్రాంతానికి అనుకూలమో, కాదో తెలుసుకొని విత్తుకోవాలని తెలియజేశారు. పీఎం కిసాన్ డబ్బులు, పడని రైతులు స్టేటస్ చెక్ చేసుకుని ఎన్పీసీఐ లింకు లేనివారు వారి అకౌంటు ఉన్న బ్యాంకులను సంప్రదించి ఎన్పీసీఐ లింకు చేసుకోవాల్సిందిగా తెలియజేశారు. జింకు జిప్సము కావలసిన రైతులు వారి రైతు సేవ కేంద్రంలో పేర్లను నమోదు చేసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నాగభూషణ్ రెడ్డి టెక్నికల్ ఏవో, గ్రామ వ్యవసాయ సహాయకురాలు శివరంజని మరియు రైతులు పాల్గొన్నారు.

# ఏపీ మోడల్ స్కూల్ ఎన్‌సిసికి ఎంపిక

### 50 మంది విద్యార్థులకు శిక్షణ



**వల్లూరు, మేజర్‌న్యూస్:** రెండు ఉమ్మడి జిల్లాల్లో ఎన్ సిసి ప్రోగ్రాం కింద 9 స్కూల్ లను ఎంపిక చేయగా అందులో గంగాయపల్లెలోని ఏపీ మోడల్ స్కూల్‌కు ఒక యూనిట్ మంజూరు అయింది మంగళవారం మోడల్ స్కూల్లో ఎన్ సిసి కమాండింగ్ అధికారి ఎన్ఎస్ మూర్తి హవెల్దార్ లు సివిల్ రెడ్డి, ప్రకాష్ చాంద్ శ్రీనివాసులు రెడ్డి తోపాటు రాజగోపాల్ రెడ్డి సుచరిత సందర్శించారు. ఏపీ మోడల్ స్కూల్ లో ఎనిమిదో తరగతి విద్యను అభ్యసిస్తున్న 50 మంది విద్యార్థిని విద్యార్థులను ఎంపిక చేశారు ఏపీ మోడల్ స్కూల్ కు ఎన్ సిసి యూనిట్ ఎంపిక కావడం పట్ల ఆకళాశాల ప్రిన్సిపల్ ఎం సురేష్ బాబు హర్షం వ్యక్తం చేశారు ఈనెల 18 నుంచి ఎంపికైన విద్యార్థులకు ఎన్ సిసి శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తారు శిక్షణ అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు సర్టిఫికెట్లు మంజూరు చేస్తారు ఆసర్టిఫికెట్లు విద్యార్థినీ విద్యార్థులకు ఉన్నత చదువులకు ఎంతగానో ఉపయోగపడతాయని ప్రిన్సిపల్ తెలిపారు, ఆదర్శ పాఠశాలలో సిటిఓగా సైన్స్ లెక్చలర్‌ను గాయత్రిని నియమించామన్నారు.

# భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ అశోక్ కుమార్



**కడప క్రైమ్, మేజర్‌న్యూస్ :** మంగళవారం జరిగిన పులివెందుల జెడ్పిటిసి ఉప ఎన్నిక లో జెడ్పిటిసి స్థానం పరిధిలోని పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్.పి అశోక్ కుమార్ పరిశీలించారు. ఓటర్లు స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్భయంగా ఓటు హక్కు ను వినియోగించుకునే విధంగా పోలీస్ అధికారులకు బందోబస్తు పై పలు సూచనలు చేశారు. ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ఎటువంటి ఘర్షణలు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విధులు నిర్వహించాలని ఆదేశించారు, సమస్య ఆత్మక ప్రాంతాలలో ఉన్న పోలింగ్ కేంద్రాలను సీసీ కెమెరాలతో డ్రోన్ కెమెరా పర్యవేక్షణలో ఎన్నిక జరిగే విధంగా చర్యలు తీసుకున్నారు,

# పోటెత్తి ప్రవహిస్తున్న కుందూ నది

### ఆనకట్ట నుండి 27956 వేల క్యూసెక్కుల నీరు

### వెల్లాల పాత వంతెనపై రాకపోకలు నిషేధం



**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** పైతట్టు ప్రాంతాల్లో కురిసిన వర్షాలకు కడప జిల్లాలో కుందూనది ఉగ్రరూపం దాల్చింది పుణ్యక్షేత్రమైన వెల్లాల సమీపంలోని కుందూ నదిపై నిర్మించిన పాత వంతెన పై ఐదు అడుగుల మేర వరద నీరు ప్రవహిస్తోంది మంగళవారం ఉదయం నుండి ఇక్కడ రాకపోకలను నిలిపివేశారు ఆర్టీసీ బస్సులు వాహనా దారులు కొత్త వంతెన పై ప్రయాణం సాగిస్తున్నారు జిల్లా సరిహద్దులోని రాజోలు ఆనకట్ట నుండి కుందూనదికి భారీగా 27956 వేల క్యూసెక్కుల వరద ప్రవాహం ఉంది ఇంకా రాత్రి ఎక్కువ స్థాయిలో నది ప్రవాహం కొనసాగుతోంది నంద్యాల జిల్లా ఆపైతట్టు ప్రాంతాల్లో కురిసిన వర్షాలకు కుందూనదిలో భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది పోలీసు రెవెన్యూ అధికారులు వాహనదారులు ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు నది దగ్గరికి ఎవరు వెళ్లకూడదని నిషేధ ఆజ్ఞలు జారీ చేస్తున్నారు ఈఏడాది ఎక్కువ వరద నీటితో కుందూ నది ప్రవహిస్తోంది

# ఇరువురు తండావాసులు కానిస్టేబుల్‌గా నియామకం

### ఇరువురికి గ్రామస్తులు సన్మానం



**దువ్వూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని నీలాపురం గ్రామపంచాయతీలోని తండాకు చెందిన బుక్కే లక్ష్మీరామ్ నాయక్ కుమారుడు శ్రీను నాయక్, మరియు బుక్కే నాద నాయక్ కుమారుడు కృష్ణా నాయక్ పోలీసు ఉద్యోగానికి సెలెక్ట్ అయ్యారు.ఇద్దరు నీలాపురం గ్రామం పంచాయతీకి సంబంధించిన తాండవాసులు.వీరి ఇరువురు ఇటీవల ప్రభుత్వం ప్రకటించినటువంటి కానిస్టేబుల్ ఫలితాలలో ఉత్తీర్ణత సాధించి, ట్రైనింగుకు అర్హత సంపాదించారు. అందులో భాగంగా నీలాపురము గ్రామ సర్పంచ్ పల్లె రామయ్య మరియు గ్రామంలోని పెద్దలు ఇరువురిని సత్కరించి ఇంకా ఎన్నో ప్రభుత్వపదవులు సంపాదించి గ్రామానికి,తండాకు, మీ తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాల్సిందిగా అందరినీ కోరుకొని ఇలాంటి అవకాశం సంపాదించుకొని గ్రామానికి పేరు తెచ్చినందుకు చాలా ఆనందంగా ఉంది అని గ్రామ ప్రజలందరూ హర్షించారు. ఈ కార్యక్రమాన్ని కోట మోహన్ రెడ్డి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముడుమాల శివశంకర్ రెడ్డి మారెళ్ళ రాజశేఖర్ రెడ్డి నారాయణరెడ్డి విజయభాస్కర్ రెడ్డి పాపారాయుడు ఎరువ లక్ష్మి రెడ్డి , పల్లె నాగయ్య, మైదుకూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి యువజన నాయకులు యేమిరెడ్డి చంద్ర ఓబుళ రెడ్డి,పంజగల సురేంద్ర, మజ్జరీ రవీంద్రలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో విద్యుత్ లైన్‌మెన్ దుర్మరణం



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని కడప - కర్నూలు జాతీయ రహదారి లో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం చెందారు. కడప జిల్లా బ్రహ్మంగారిమఠం నరసన్నపల్లి గ్రామానికి చెందిన ఎస్.రమణయ్య (43) ప్రొద్దుటూరు నుండి తన సొంత ఊరు నరసన్నపల్లెకు వెళ్తు మైదుకూరు బైపాస్ నుండి కడప వైపు వెళ్తున్న సమయంలో కడప నుండి వస్తున్న %ూ్రా39మీా%3972 కారు ఢీ కొనడంతో రమణయ్య అక్కడి కక్కడే మరణించినట్లు పోలీసులు తెలిపారు. మృతుడు రామయ్య బ్రహ్మంగారిమఠం మండలంలోని మల్లేపల్లి సబ్ స్టేషన్ లో విద్యుత్ లైన్ మెన్ గా విధులు నిర్వహిస్తున్నాడు మృతుడికి ఒక కుమారుడు ఉన్నాడు.పోలీసులు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు

## చిలంకూరులో జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం



**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్ :** మండలం పరిధిలోని చిలంకూరు లోని జిల్లా పరిషత్ హైస్కూల్ నందు జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా డాక్టర్ సాయి చరిత రెడ్డి ఆధ్వర్యం లో రక్త హీనత గురించి అవాగాన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె నులి పురుగులు సోకిన విద్యార్థులు రక్త హీనత ,పోషకాహార లోపం ,నీరసం, వెయిట్ లాస్ వంటి ప్రమాదకర లక్షణాలు వుంటాయని ,ప్రతి ఆరు నెలల కు నులి పురుగుల నివారణ కార్యక్రమంలో ఆబ్సెంట్ కాకుండా ఆల్బెండాజోలు టాబ్లెట్ భోజనం చేసిన అర్థగాంత తరువాత చప్పరించి నమిలి మింగాలని,ప్రతిరోజు భోజనం ముందు,బాత్రూమ్ పోయవచ్చిన తరువాత హ్యాండ్ వాషింగ్ చేసుకోవాలని,సానిటరీ లెట్రినెస్ ఉపయోగించాలని తెలిపారు.వారానికి ఒక్కసారైనా గోర్లు కత్తిరించుకోవాలని, కూరగాయలు, పండ్లు శుభ్రమైన నీటితో కడికి వాడాలని తెలిపారు.విద్యార్థుల ఎవరైనా ఆబ్సెంట్ అయి ఉంటే ఈ నెల 20 ఆగస్ట్ తప్పకుండా టాబ్లెట్స్ మింగాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డెప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ నాగమునిరెడ్డి పరిసరాలు శుభ్రం గా ఉంచుకోవాలని,బయట తిరిగేటప్పుడు విద్యార్థులు,చెప్పులు ధరించాలని,పోషకహర నివారణకు ప్రొటీన్స్,కార్బోహైడ్రైట్స్,విటమిన్స్ వుండే ఆహారం తీసుకోవాలని తెలిపారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పార్వతమ్మ,హెల్త్ సూపెర్వైసర్లు ,శుభద్రమ్మ, రవికుమార్ ,ఆరోగ్య కార్యకర్త గంగా భవని,ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

## మత్తు, హెచ్ ఐ వి పై యువతకి అవగాహన అవసరం

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నాగరాజు**



**పులివెందుల మేజర్‌న్యూస్ :** మత్తు మరియు హెచ్ ఐ వి పై యువత అవగాహన కలిగి ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నాగరాజు పిలుపునిచ్చారు. పులివెందుల పట్టణం లోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి లో మంగళవారం నిర్వహించిన హెచ్ ఐ వి, మాదక ద్రవ్యాల నివారణ కొరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు చేపట్టబోతున్న మాసోత్సవాల కార్యక్రమం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నాగరాజు, ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీనివాస్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెచ్ ఐ వి, ఎయిడ్స్ బాధితుల పట్ల వివక్ష వీడాలని, ముఖ్యం గా యువత మాదక ద్ర,వ్యాలు, మత్తు పానీయల పై అవగాహన కలిగి ఉండాలని, నిత్యం వీటి పై చర్చ జరుపుకోవాలని, ప్రతిఒక్కరు తరచూ మాట్లాడుకొంటూ ఉండాలని తద్వారా హెచ్ ఐ వి అరికట్టడం సాధ్యం అవుతుంది అని, అలాగే గంజాయి, బ్రౌన్ షుగర్ లాంటి మత్తు ఇచ్చే వాటిని నిర్మూలించేందుకు యువత ముందుండాలన్నారు.ఈ కార్యక్రమం లో రెసిడెన్షియల్ మెడికల్ అధికారి నవీన్,పులివెందుల ప్రాంత ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఖాజా మొయిద్దీన్, ఎయిడ్స్ నియంత్రణ విభాగం వైద్యులు డాక్టర్ సౌజన్య, డాక్టర్ శ్రీనివాస్,ఐసీటీసీ,ఎస్ టీడీ, పొగాకు నియంత్రణ, టీబీ కౌన్సిలర్ లు వెంకటసుబ్బయ్య, బాదల్ వల్లి, సుమలత, భాగ్యలక్ష్మి, ల్యాబ్ టెక్నీషియన్ నాగేష్, సీడీ ఎస్ మేనేజర్ వలి, సిబ్బంది,సీనియర్ అసిస్టెంట్ నరేష్, ఆసుపత్రి సిబ్బంది,స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో హెచ్.ఐ.వి పై అవగాహన కల్పించాలి

**సీనియర్ సివిల్ జడ్జి బాబా ఫకృద్దీన్**



**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** గ్రామాల్లోకి వెళ్లి ప్రజలకు హెచ్.ఐ.వి పై అవగాహన కల్పించాలని సీనియర్ సివిల్ జడ్జి బాబా ఫకృద్దీన్ అన్నారు.సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ,జిల్లా ఎయిడ్స్ నియంత్రణ నివారణ సంస్థ సహకారం తో ఏపిశాక్స్ ,న్యాకో ఆదేశాల ప్రకారం వివిధ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో అంతర్జాతీయ యువజన దినోత్సవం సమావేశం నిర్వహించారు.ప్రజల్లో హెచ్.ఐ.వి., ఎయిడ్స్,సుఖ వ్యాధులు, మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పించేయందుకు 2 నెలల పాటు "ఇగ్నోర్ చేయవద్దు మరొక్కసారి గుర్తు చేసుకోండి" రాష్ట్ర స్థాయి కాంపెయిన్ కళాశాల సెమినార్ హాల్ ప్రారంభించారు .ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా జడ్జి బాబా ఫక్రుద్దీన్, గౌరవ అతిథులుగా ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రవీంద్రనాథ్, జిల్లా ఎయిడ్స్, లెప్రసి టీబీ అధికారి యస్. రవిబాబు, క్లస్టర్ ప్రోగ్రామ్ అధికారి భాస్కర్ లు హాజరయ్యారు.ఆర్.ఆర్.సి కోఆర్డినేటర్,ఎన్.ఎస్.ఎస్.,దిశా బృందం వారు విద్యార్థుల సమక్షం లో లాంఛనంగా ప్రారంభించారు. అవగాహనా పోస్టర్లను విడుదల చేశారు.అనంతరం జడ్జి మాట్లాడుతూ జిల్లాలోని వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, పి.హెచ్.సి స్టాఫ్,టింగో లు, లింక్ వర్కర్ స్కీం, స్వచ్ఛంద సేవా సంస్థల సహకారం తో జిల్లాలో ని ప్రతి గ్రామాని కి వెళ్లి హెచ్.ఐ.వి. పరీక్ష, సుఖ వ్యాధులు, కండోమ్, టోల్ ఫ్రీ నెంబర్ 1097, హెచ్.ఐ.వి యాక్ట్ 2017, అపోహలు మీద ర్యాలీలు లైన్ డిపార్ట్మెంట్ సహకారంతో ప్రచారం జరుగుతోందని తెలిపారు.జిల్లా ఎయిడ్స్, లెప్రసి , టీబీ అధికారి మాట్లాడుతూ ప్రణాళికాబద్ధమైన కార్యాచరణ రూపొందించి హెచ్ఐవి బాధితులకు, హెచ్ఐవి బారిన పడుతున్న వారికి ఉచితంగా పరీక్షలు, టీబీ ,సురక్షిత మైన జీవన శైలి గురించి ప్రజలకు తెలియజేసి, సేవలు అందిస్తుందని తెలిపారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ రాష్ట్ర స్థాయి క్యాంపెయిన్ ను వివిధ రకాలుగా అనగా అవగాహన కార్యక్రమాలు ,ర్యాలీలు, హెల్త్ క్యాంపు ల ద్వారా లైన్ డిపార్ట్మెంట్ల సహాయంతో గ్రామాలలో, అర్బన్ ఏరియాలలో, కాలేజీలలో నిర్వహించడం జరుగుతుందన్నారు.క్లస్టర్ ప్రోగ్రాం అధికారి మాట్లాడుతూ అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతోందని అన్నారు. అతిథులు ఆర్.ఆర్.సి కోఆర్డినేటర్ ఏ.నాగరాజు, డాక్టర్ సావిత్రి,ఎన్.ఎస్.ఎస్ ఆఫీసర్ పి.నాగరాజు మాట్లాడుతూ కళాశాలలో స్టూడెంట్స్ అవగాహన కలిగించి తద్వారా ఎక్కువ మంది హెచ్ ఐవి పరీక్షలు చేసుకునేందుకు ముందుకొచ్చేలా నాకో ఆదేశాలకనుగుణంగా జిల్లాలలో అవగాహనా కార్యక్రమాల్ని చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో దిశా సిబ్బంది అబ్దుల్ సాదిక్ తదితరులు పాల్గొన్నారు

## నులి పురుగుల నివారణ ద్వారా పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం

**ఎన్ డి డి రాష్ట్ర పర్యవేక్షణ అధికారి డాక్టర్ జమాల్ బాషా**



**చెన్నూరు మేజర్‌న్యూస్ :** నులి పురుగుల నివారణకు పిల్లలు ఇచ్చే ఆల్బెండజోల్ మాత్రలతో వారు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండేందుకు తోడ్పడుతుందని ఎన్ డి డి రాష్ట్ర పర్యవేక్షణ అధికారి,జోనల్ మలేరియా అధికారి డాక్టర్ జమాల్ బాషా అన్నారు.జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం చెన్నూరు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో చెన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.వినయ్ కుమార్ రెడ్డి,అర్ బి ఎస్ కే పోగ్రాం మేనేజర్ ఎన్.నవీన్ కుమార్ తో కలిసి 400 గ్రాములు ఆల్బెండజోల్ మాత్రలు విద్యార్థులకు వేశారు.ఈ సందర్భంగా ఆయన నులిపురుగుల ద్వారా శరీరంలో రక్తహీనత,పోషకాహారలోపం, ఆకలి లేకపోవడం,బలహీనత, కడుపునొప్పి,వికారం,విరోచనాలు, బరువు తగ్గడం వంటి ఇబ్బందులు తలెత్తుతాయని వివరించారు. అనంతరం పాఠశాలను తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో నిత్యపూజయ్య, ఎంపీహెచ్ఓ సునీల్,రామ్మూర్తి నాయక్ సోషల్ వర్కర్ ఆర్ బి ఎస్ కే,హెల్త్ సూపెర్వైజర్ సుబ్బారామయ్య,వైద్య సిబ్బంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చిన్నగులువలూరులో పొలం పిలుస్తుంది కార్యక్రమం



**చాపాడు మేజర్‌న్యూస్ :** పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మంగళవారం చాపాడు మండలంలో చిన్నగురువలూరు రైతు సేవా కేంద్రం పరిధిలో గాంధీనగరం, మరియు పెద్దగురువలూరు రైతుసేవాకేంద్రం పరిధిలో ఓబుల్ రెడ్డి పేట గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి దేవి పద్మలత ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా రైతులకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పంట బీమాకు సంబంధించి పంట ధ్రువీకరణ పత్రాలు జారీ చేయడం జరిగింది, మరియు పంట నమోదు యొక్క ప్రాముఖ్యత ప్రభుత్వం నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలు మరియు పథకాల గురించి వివరించడం జరిగింది . వరిలో రైతులు పాటించవలసిన యాజమాన్య పద్ధతులు మరియు దానికి తగిన సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈవో స్వప్న , గ్రామ వ్యవసాయ సహాయకులు రాము, అంజలి పాల్గొన్నారు.

## బండివారిపల్లెలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు మండలంలోని బండివారిపల్లి మరియు తిమ్మాయపల్లి గ్రామాలలో మంగళవారం వ్యవసాయ అధికారి బలగంగాధర్ రెడ్డి ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాలలో సాగుచేసిన వివిధ పంటల స్థితిగతుల గురించి రైతులతో చర్చించడం జరిగింది. అలాగే పంట నమోదు మరియు పంటల బీమా ఆవశ్యకతల గురించి మరియు వ్యవసాయ శాఖ ద్వారా వచ్చే పథకాలు గురించి రైతులకు తెలియజేయడం జరిగింది.అన్నదాత సుఖీభవ మరియు పీఎం కిసాన్ పథకంలో భాగంగా భూమి కలిగిన రైతులకు రేషన్ కార్డులో ఒకరి చొప్పున 7వేల రూపాయలు ఇవ్వడం జరిగిందని ఇందులో రాష్ట్ర ప్రభుత్వం వారు అన్నదాత సుఖీభవ ద్వారా 5వేల రూపాయలు మరియు కేంద్ర ప్రభుత్వం వారి పీఎం కిసాన్ పథకం ద్వారా 2వేల రూపాయాల చొప్పున రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని ఇంకా ఎవరైనా డబ్బులు పడని వారు



ఉంటే వ్యవసాయ కార్యాలయం వద్దకు లేదా మీ గ్రామాలలో ఉండే రైతు సేవా కేంద్రం వద్దకు వెళ్లి జాబితాలో మీ పేరు ఉందా లేదా అని చూసుకోవచ్చని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీఈఓ ఐ.వినయ్ బాబు , ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు ఆయా గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది,

# విద్యార్థుల హక్కులను ఉల్లంఘించే ప్రభుత్వాలు రద్దు చేయాలి

## విద్యా రంగంలో సమస్యలను పరిష్కరించాలి: ఎఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు లేలా కృష్ణ

**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** యర్రగుంట్ల మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ ఎఫ్ 90వ వ్యవస్థాపక దినోత్సవాన్ని జరుపుకుంది. ఎఐఎస్ ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు లీలా కృష్ణ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లేలా కృష్ణ మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్యం కోసం మరియు ఈ దేశాన్ని పాలిస్తున్న బ్రిటిష్ శ్వేతజాతీయులకు వ్యతిరేకంగా మన జన్మహక్కు కోసం పోరాడటానికి ఏర్పడిన సంఘం అని అన్నారు. ఆగస్టు 12, 1936న, ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలోని బనారస్ విశ్వవిద్యాలయ విద్యార్థులు విద్యా రంగంలోని సమస్యలను పరిష్కరించడానికి అవిశ్రాంత పోరాటం ప్రారంభించారు మరియు నేటికి ఇది ప్రారంభమై 90 సంవత్సరాలు అయింది. విద్యార్థుల హక్కులను తుంగలో తొక్కుతున్న జేవీలను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. రాజకీయ పార్టీల అనుమతి లేకుండా జేవీలను ఎవరి ప్రయోజనం కోసం విద్యాసంస్థల్లోకి తీసుకువచ్చారని వారు ప్రశ్నించారు. ప్రభుత్వ విద్యను కాపాడాలని వారు డిమాండ్ చేశారు. దేశంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం విద్యను కలుషితం చేయడానికి ప్రయత్నిస్తోందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన వారి చరిత్రను, దేశం కోసం బ్రిటిష్ వారికి పావులుగా పనిచేసిన వారి చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చడాన్ని వారు విమర్శించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎన్డీఏ ప్రభుత్వం విద్యార్థులకు అనేక వాగ్దానాలు చేసి, ఆ హామీలను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. మదర్స్ సెల్యూట్ పథకంలో అనేక షరతులు విధించారని, చాలా మంది విద్యార్థులు వాటిని పొంద లేదని వారు అన్నారు. ప్రభుత్వ బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీ హాస్టల్ విద్యార్థుల సమస్య లను పరిష్కరించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు,



కాస్మెటిక్ ఛార్జీలు పెంచాలని వారు డిమాండ్ చేశారు. విద్యా సంవత్సరం ప్రారంభమై మూడు నెలలు గడిచినా డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభం కాలేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. పేద విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేస్తున్న జీవో నంబర్ 77ను రద్దు చేస్తామని యువగలం పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని వారు డిమాండ్ చేశారు. మన ప్రభుత్వం అధికారంలోకి వస్తే వైద్య విద్యను ప్రైవేటీకరించకుండా జీవో నంబర్ 107, 108లను రద్దు చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టు కోవాలని వారు అన్నారు. విద్యా రంగంలోని సమస్యలను పరిష్కరిం చడానికి రాబోయే కాలంలో ఎఐఎస్ఎఫ్ మిలిటెంట్ పోరాటాలను నిర్వహించడానికి విద్యార్థి లోకం సిద్ధంగా ఉండాలని వారు పిలుపునిచ్చారు.సోను , నరేష్ , రాజు , ప్రకాశంద్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జాతీయ నులిపురుగుల దినోత్సవం

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్: నాగరాజు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్: నాగరాజు పులివెందుల అర్బన్ పరిధిలోని జయమ్మ కాలనీ అంగన్వాడీ కేంద్రం మరియు వేముల హైస్కూల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన అక్కడ జరుగుతున్న నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని పర్యవేక్షించి, సిబ్బందికి సమగ్ర సూచనలు అందించారు.పిల్లలకు నులిపురుగులు వ్యాపించకుండా ఉండేందుకు వ్యక్తిగత పరిశుభ్రత, ఆహారపు అలవాట్లు, గోర్లు కత్తిరించుకోవడం, చేతులు కడుక్కోవడం, వండిన ఆహారాన్ని మాత్రమే తినడం వంటి ముఖ్యమైన జాగ్రత్తల గురించి పిల్లలకు వివరించారు. తల్లిదండ్రులు కూడా పిల్లల ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టి, ప్రభుత్వ ఆరోగ్య సిబ్బందితో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పులివెందుల జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్:ఖాజా మొద్దీన్, జిల్లా అసిస్టెంట్ మలేరియా అధికారి వెంకటరెడ్డి, డాక్టర్: శాంత కుమార్, డాక్టర్: శరణ్య, సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య, ఎపిడెమియాలజిస్ట్ : ఖాజా మొద్దీన్ స్థానిక వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# సచివాలయ సిబ్బందికి ప్రమోషన్లు కల్పించండి మంత్రికి వినతి పత్రం



**కలసపాడు మేజర్‌న్యూస్ :** మండలంలోని ఎగువ తంబళ్లపల్లె గ్రామపంచాయతీ వెల్ఫేర్ అసిస్టెంట్( యూనిట్ ఎంప్లాయ్ మెంట్ అసోసియేషన్ హెల్పర్ గవర్నమెంట్ ఎంప్లాయ్ ను అసోసియేషన్ రాష్ట్ర ప్రెసిడెంట్) పి సిద్దేశ్వర రెడ్డి మంగళవారం తుమ్మలి పల్లి కళాక్షేత్రం, విజయవాడ నందు సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డోలా బాల వీరాంజ నేయ స్వామిని సంక్షేమం మరియు విద్యా సహాయకుల కు పదోన్న తులు కల్పించాలని యునైటెడ్ వెల్ఫేర్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసి యేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పొట్టేటి సిద్దేశ్వర రెడ్డి, సంఘం సభ్యులు విజయ్ కుమార్, హరీష్ తదితరులు విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ సందర్బంగా మంత్రి వర్యులు మాట్లాడుతూ మీ ప్రమోషన్ ఛానల్ ప్రాసెస్ లో ఉంది,త్వరగానే మీకు పదోన్నతులు వస్తాయని చెప్పారు.అలాగే సాంఘీక సంక్షేమ విభాగం, డైరెక్టర్ శ్రీమతి లావణ్య ను కూడా వినతి పత్రం అందించడం జరిగింది. పదోన్నతుల ఫైల్ గురించి సానుకూలంగా ఫైల్ త్వరగా ప్రాసెస్ చేస్తామని మంత్రివర్యులు అన్నారని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పి సిద్దేశ్వర రెడ్డి తెలిపారు.

# ఒక మాత్రతో నులిపురుగులను నివారిద్దాం

## – డాక్టర్ సురేష్ బాబు, డాక్టర్ షేక్ రోషిణి, డాక్టర్ హేమలత

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రంపరదిలోని దువ్వూరు మండలం పరిధిలోని కస్తూరిభాగాంధీవిద్యాలయం మరియు చింత కుంట గ్రామం ఉన్నత పాఠశాల, మాచనపల్లి ఉన్నత పాఠశాల ల పర్యవేక్షణలో భాగంగా అన్ని ప్రభుత్వ,ప్రైవేట్ స్కూల్స్ అంగన్వాడి సెంటర్ నందు జాతీయ నులిపురుగుల దినోత్సవం జరపడమైనది. ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేష్ బాబు మాట్లాడుతూ మానవ శరీరంలో ఈ నులిపురుగులు ఉండటం వలన ముఖ్యంగా విద్యార్థినీ విద్యార్థులకు రక్తహీనత, నీరసంగా ఉండటము తల తిరగడము కడుపునొప్పి రావ డము మొదలగు లక్షణాలు ఉండటం వలన విద్యార్థి విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పినటువంటి పాఠ్యాంశాలు సరైన రీతి లో అర్థం చేసుకోకపోవడం జరుగుతుంది.కావున ఈ నులిపురుగుల నివారణ కోసం కేంద్ర ప్రభుత్వము రాష్ట్ర ప్రభుత్వము సంయుక్తముగా ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఈ ప్రోగ్రామ్ను నిర్వహించబడునని పేర్కొనడమైనది, ప్రతి విద్యార్థినీ విద్యార్థులకు ఆరు నెలలకు ఒకసారి నులి పురు గు లను నివారణ కోసము ఆల్బెండజోల్ మాత్రలను మధ్యాహ్నం భోజనం తర్వాత మ్రింగించి నులి పురు గు ల నివారణకు తోడ్పడుతారని అదేవిధంగా ప్రతి ఉపాధ్యాయ ఉపాధ్యాయురాలు అందరూ కూడా విద్యార్థినీ విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతను గురించి పరిసరాల పరిశుభ్రత గురించి చేతులు శు భ్రత గురించి ఆరోగ్య విస్తరణ అధికారి రాజగోపాల్ వివరించడమైనది అనం తరము డాక్టర్ షేక్ రోషిణి మాట్లా డుతూ ప్రతి విద్యార్థినీ విద్యార్థులకు ఆల్బెం డజోళ్ళు మాత్రలు ప్రాముఖ్యతను గురించి. వివరించడమైనది, ఈ కార్యక్ర మంలో ఉపాధ్యాయుని ఉపాధ్యా యులు మరియు కాలేజ్ ప్రిన్సిపాల్ అందరు కూడా రెండు



సంవత్సరాల నుంచి 19 సంవత్స రాల పిల్లలకు అందరికి కూడా ఒకే రోజు ఒకేసారి ఈ మాత్రలు మింగించడం వలన నులిపురుగులు ఒకరి నుంచి ఒకరికి వ్యాప్తి చెందకుండా కాపాడుకోవచ్చని చెప్పడమైనది. చిన్న సింగన పల్లె సచివాలయ పరిధిలో హరి చందన, ఏఎన్ఎం చంద్రకళ ఆధ్వర్యంలో నూలిపురుగుల నివారణ మాత్రలు మింగించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేష్ బాబు, డాక్టర్ రోషిణి, డాక్టర్ హేమలత ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు,ఉపాధ్యాయులు, హెల్త్ సూపెర్వైసర్ శివ గంగ రాజు మరియు ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ వైద్య కళాశాలలో ర్యాగింగ్ ఫ్రీ క్యాంపస్‌పై అవగాహన





**కడప రిమ్స్ మేజర్‌న్యూస్ :** సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ప్రతి కళాశాలలో ర్యాగింగ్ నివారణకు తగిన చర్యలు చేపట్టాలని సూచించిన నేపథ్యంలో కడప ప్రభుత్వ వైద్య కళాశాలలో యాంటీ ర్యాగింగ్ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కోఆర్డినేటర్,కళాశాల ప్రిన్సిపాల్ డా.జమున మాట్లాడుతూ ప్రతి సీనియర్ విద్యార్థి జూనియర్ విద్యార్థులను సోదర సోదరి భావంతో చూసి వారిని అభివృద్ధి వైపు నడిపించాలని కోరారు.కడప వైద్య కళాశాలను ర్యాగింగ్ రహిత క్యాంపస్‌గా నిలబెట్టడం అందరి బాధ్యత అని ఆమె అన్నారు. అనంతరం కమిటీ సభ్యులు మాట్లాడుతూ విద్యార్థులు తమ భవిష్యత్ కోసం ర్యాగింగ్ ఘటనలకు దూరంగా ఉండి సఖ్యతతో మెలగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బయోకెమిస్ట్రీ విభాగానికి చెందిన డా.లక్ష్మీ నరసమ్మ,సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి అధిపతి డా.సునీల్ కుమార్ రెడ్డి,అనస్థీషియా విభాగ అధిపతి డా.సునీల్ చిరువెల్ల,డా.సుబ్బరాయుడు పాల్గొన్నారు.

# సాముహిక మంగళ గౌరిదేవి వ్రతం

## – పెద్దసంఖ్యలో మహిళలు



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** స్థానిక బలిజ సంఘం వీధిలో వెలసిన శ్రీగౌరిదేవి ఆలయంలో సాముహిక మంగళ గౌరిదేవి వ్రతాన్ని భక్తీ శ్రద్ధలతో పాటించారు. మంగళవారం పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కొత్తూరు వరలక్ష్మి, జగన్మోహన్ లు, భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘం అధ్యక్షులు కుళాయప్ప, చంద్రశేఖర్, గౌరవాధ్యక్షులు రెడ్డయ్య, డా.రంగయ్య, మహిళా మండలి అధ్యక్షురాలు రత్నాలమ్మ, డా. రాజారాం, ఆలయ అర్చకుడు ప్రసాద్ శర్మ తదితర సభ్యులు పాల్గొన్నారు.

# మా ఓటు హక్కును హరించారు

## ధ్వజమెత్తిన కణంపల్లి మహిళలు ఓటర్లు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** జెడ్పిటిసి ఎన్నికలు పులివెందుల మండలంలో మంగళవారం భారీ బందోబస్తుతో పోలీసు బలగాల మధ్య నిర్వహించడం జరిగింది. అయితే కణంపల్లిలోని గ్రామం మహిళలు ఓటు వేయడానికి పోలింగ్ బూత్ కి వెళ్తుంటే బయట వ్యక్తులు అడ్డుకున్నారని వీరికి పోలీస్ సిబ్బంది సహకరించి తమ ఓటు హక్కును వినియో గించకుండా హరించడం జరిగిందని ఆవేదన వ్యక్తపరిచారు . దీనిపై ఎన్నికల కమిషన్ వెంటనే చర్యలు చేపట్టాలని తమ ఓటును తానే వేసే విధంగా మళ్లీ పోలింగ్ నిర్వహించాలని గ్రామస్తులు కోరారు.

## నులిపురుగుల నివారణపై అవగాహన

### - డాక్టర్ పృధ్వీకుమార్ రెడ్డి



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** నులిపురుగుల నివారణపై విధ్యార్ధులకు అవగాహన కల్పించినట్లు తాళ్లపల్లి పిహెచ్సి వైద్యుడు డా.పృధ్వీకుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం స్ధానిక సంసీద్ ఇంటర్నేషనల్ పాఠశాలల్లోని విధ్యార్ధులకు నులిపురుగుల నిర్మూలనకు అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రత తప్పనిసరి పాటించాలని, పరిసరాల పరిశుభ్రత ఎంతో ముఖ్యమని వెల్లడించారు. వీటి బారిన పడకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అలాగే 1-2 ఏళ్ల లోపు పిల్లలకు సగం మాత్ర పొడి చేసి నీటిలో కలిపి వేయాలన్నారు. 2-3 ఏళ్ల పిల్లలకు పూర్తి మాత్రను పొడిచేసి నీటిలో కలిపి వేయాలని, 3-19 ఏళ్ల పిల్లలు పూర్తి మాత్రను నమిలి నీరు త్రాగాలన్నారు. అంతేకాకుండా తీసుకునే ఆహారంపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రమీలాదేవి, సిహెచ్ఓ బసవయ్య, ఆశా కార్యకర్త సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## రాజంపేట మాజీ ఎమ్మెల్యే మృతికి సంతాపం తెలిపిన స్వామి శివరామకృష్ణ నంద సరస్వతి



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** ఈనెల 12 వ తేదీన రాజంపేట మాజీ ఎమ్మెల్యే మదనమోహన్ రెడ్డి మృతికి ఆయనతోపాటు ఎమ్మెల్యేగా పనిచేసిన (బద్వేల్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వి. శివరామకృష్ణారావు) ప్రస్తుత స్వామి శివరామనంద సరస్వతి రిషికేశ్ లోని దయా నంద ఆశ్రమంలో ఉంటున్న ఆయనకు మాజీ ఎమ్మెల్యే మదనమోహన్ రెడ్డి మృతి చెందిన వార్త తెలియడంతో ఆయన మృతికి సంతాపం తెలిపి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా స్వామి శివరామనంద సరస్వతి రిషికేశ్ నుండి చరవాణి ద్వారా మాట్లాడుతూ తాను మదన మోహన్ రెడ్డి ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీలో పని చేసామన్నారు. ప్రజల కోసం ఇరువురం అనేక కార్యక్రమాలు నిర్వహించమ న్నారు. గత స్మృతులను గుర్తు చేసుకుంటూ ఆయనతో ఉన్న అనుబంధాన్ని, స్నేహాన్ని మరోసారి జ్ఞప్తికి తెచ్చుకున్నారు. మదనమోహన్ రెడ్డి రాజకీయాల్లో ఎంతో ఉత్తముడని ప్రజల కోసం కష్టపడి పని చేసే వారని, ఆయన మరణం రాజంపేట ప్రజలకు తీరని లోటుగా స్వామి పేర్కొన్నారు.

## ఆరోగ్య పరిరక్షణకు అల్బెండజోల్ అవసరం

### - ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అవగాహన




**వేంపల్లె మేజర్‌న్యూస్ :** విధ్యార్ధుల ఆరోగ్య పరిరక్షణకు అల్బెండజోల్ మాత్రలు తప్పనిసరి అవసరమని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నాగేంద్ర అన్నారు. మంగళవారం ఆ కళాశాలలో విద్యార్ధులకు అవగాహన కార్య క్రమం నిర్వహించారు. అనంతరం వైస్ ప్రిన్సిపాల్ డా. సతీష్ మాట్లా డుతూ పరిసరాలు, వ్యక్తిగత అపరిశుభ్రత ద్వారా మానవ దేహంలోనికి హాని కలిగించే సూక్ష్మ జీవులు చేరుతాయన్నారు. దీంతో రోగ నిరోధక శక్తి కోల్పోయి బలహీన పడుతామన్నారు. వీటి నివారణకు అల్బెండజోల్ మాత్రల పాత్ర గణనీయంగా ఉంటుందన్నారు. వీటిని భోజనం తర్వాత తీసుకోవాలని సూచించారు. అలాగే ఎన్ఎస్ఎస్ అధికారులు డా.ఓబుల్ రెడ్డి, డా. మల్లేశ్వరమ్మలు అల్బెండజోల్ మాత్రలను ఎలా వినియోగించాలో తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ తేజేంద్ర పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ, ఎంపిల అరెస్ట్ దుర్మార్గమైన చర్య

- ఈవీఎం వద్దు.. బ్యాలెట్ పేపర్ ముద్దు
- కాంగ్రెస్ ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి

**వేంపల్లె మేజర్‌న్యూస్ :** ప్రజాస్వామ్యానికి ఎన్నికలు ప్రాణవాయువు, ఎన్నికలకు సక్రమమైన, సమగ్రమైన ఓటర్ల జాబితా అతి ప్రధానమైన అంశం.. ఓటర్ల జాబితాలో తప్పొప్పులు, అవకతవకలు ఉన్నాయని, వీటిని సరిదిద్దాలని చెప్పేందుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఎంపీలు ఎన్నికల కమీషన్ అపాయింట్మెంట్ ఇవ్వకుండా రాహుల్ గాంధీని, ఎంపిలను అరెస్ట్ చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి మండిపడ్డారు. గుమ్మడికాయ దొంగ అంటే భుజాలు తడుముకున్నట్లు ఎన్నికల కమిషన్ వాలకం అన్నారు. ఈవీఎం లను మ్యానిప్యులేషన్ చేయొచ్చని అన్ని రాజకీయ పార్టీల నేతలు, సాంకేతిక నిపుణుడు ఎలాన్ మస్క్ కూడా చెప్పడం జరిగిందన్నారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ స్థానంలో బ్యాలెట్ పేపర్ పెట్టాలని కోరుతున్నట్లు తెలిపారు. అనేక అభివృద్ధి చెందిన దేశాలు బ్యాలెట్ పేపర్ వాడుతున్నాయని, ఈవీఎం లు వాడటం లేదన్నారు. ఈ విషయంపై ఎన్నికల కమిషన్ పంతానికి పోవాల్సిన అవసరం ఏముంది? అని ప్రశ్నించారు. రాబోయే ఎన్నికలు బ్యాలెట్ పేపర్ ద్వారా నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోందని తులసిరెడ్డి అన్నారు.



## అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ సమావేశాలు



**కలసపాడు మేజర్‌న్యూస్ :** కలసపాడు మండలంలోని ఆర్టీసీ బస్టాండ్ అంబేద్కర్ సర్కిల్ లో అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ సమావేశాలు 2025 సెప్టెంబర్ 8, 9,10 తేదీలలో కడప జిల్లా లో మొట్టమొదటిసారిగా జరుగుతున్నాయి అని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు గురయ్యా మాట్లాడుతూ ఈ సమావేశాలలో దేశం నలుమూలల నుండి ప్రజా పోరాటాలు చేస్తున్న వందలాదిమంది జాతీయ నాయకులు పాల్గొంటున్నారు ఈ సమావేశాలలో దేశవ్యాప్తంగా వ్యవసాయ కార్మికులు గ్రామీణ పేదలు రైతులు ఉపాధి కూలీలు మేటి లవారు ఎదుర్కొ ంటున్న సమస్యలపై దేశవ్యాప్తంగా ఆందోళన పోరాటాలను ఉధృతం చేయ డానికి దేశ సమైక్యత సమగ్రత రాజ్యాంగ రక్షణ చేయవలసిన భవిష్య త్తు కార్యక్రమాల ప్రణాళికలను రూపొందించడం జరుగుతుంది నాయకులు అధికారులు రైతులు విరాళాలు ఇచ్చి సమావేశాలను జయ ప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘం అవాజ్ నాయ కులు పాల్గొన్నారు వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి సుదర్శన్ అవా జ్ కమిటీ మండల నాయకులు నాగుర్వలి మండల అధ్యక్షులు హుస్సేన్ పీరా ఉపాధి కూలీలు మేటి నతనెలు యేసయ్య ప్రజలు పాల్గొన్నారు

## సమాజ శ్రేయస్సు కొరకు యువత ముందుకు రావాలి

### రిటైర్డ్ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ దేశాయి మార్కారెడ్డి




**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ళ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం వివేకానంద ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రిటైర్డ్ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ దేశాయి మార్కా రెడ్డి మాట్లాడుతూ మంచి సమాజం కొరకు యువత ముందడుగు వేయాలన్నారు. క్రమశిక్షణ, పట్టుదల, నైతిక విలువలతోనే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని పేర్కొన్నారు. స్వామి వివేకానందుని ఆశయాలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల న్నారు. ఈ కళాశాల పూర్వ విద్యార్థి పాపిజెన్ని రామకృష్ణారెడ్డి ఇక్కడ చదువుకునే సమయంలో స్వామీజీ స్ఫూర్తిని పొంది నేడు ఎనలేని సేవలు చేస్తూ గొప్ప పేరు ప్రఖ్యాతులు సంపాదించుకోవడం తమకు గర్వంగా ఉందని ప్రిన్సిపాల్ రామిరెడ్డి అన్నారు. అనంతరం 200 మంది యువతకు మేలుకో నేస్తమా పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి సేవలను ప్రశంసిస్తూ మార్కారెడ్డి, కళాశాల బృందం ఆయనను ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు చంద్రశేఖర్ రెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## బద్వేల్ మండల పరిధిలో ని పాఠశాలల్లో నూలి పురుగుల వల్ల వచ్చే అనర్ధాలపై అవగాహన కార్యక్రమం

మానవ శరీరంలో ఈ నులిపురుగులు ఉండటం వలన రక్తహీనత, నీరసము పలు వ్యాధి లక్షణాలను గుర్తించవచ్చు..
ఒక మాత్ర తో నులిపురుగులను నివారిద్దాం.. పిల్లలను ఆరోగ్యవంతులుగా తీర్చి దిద్దుదాం..
తొట్టిగారిపల్లె మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జి.రాజేష్ కుమార్ ..

**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ మండల పరిధిలో ని పాఠశాలల్లో నూలి పురుగుల వల్ల వచ్చే ఆరోగ్య సమస్యలు అనర్ధాలపై అవగాహన కార్యక్రమంలో భాగంగామానవ శరీరంలో ఈ నులిపురుగులు ఉండటం వలన రక్తహీనత, నీరసము పలు వ్యాధి లక్షణాలను గుర్తించవచ్చునని ఒక మాత్ర తో నులిపురుగులను నివారించి పిల్లలను ఆరోగ్యవంతులుగాతీర్చిదిద్దుతామనితొట్టిగారిపల్లె మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జి.రాజేష్ కుమార్ ..బద్వేల్ మండలం పరిధిలోని శ్రీ చైతన్య ఉన్నత పాఠశాల మరియు తిరువెంగళపురం ఉన్నత పాఠశాల పర్యవేక్షణలో భాగంగా అన్ని ప్రభుత్వ,ప్రైవేట్, అంగన్వాడి సెంటర్ నందు జాతీయ నులిపురుగుల దినోత్సవం జరపడమైనది ఈ కార్యక్రమంలో డాక్టర్ జి. రాజేష్ కుమార్ మాట్లాడుతూ మానవ శరీరంలో ఈ నులిపురుగులు ఉండటం వలన ముఖ్యంగా విద్యార్థినీ విద్యార్థులకు పలు రకాల ఆరోగ్య సమస్యలు వస్తాయని వెంటనే డాక్టర్లు అందించే నులీపురుగుల నియంత్రణకు కొరకువిద్యార్థి ని విద్యార్థులు మందులు వాడడం వల్ల ఉపాధ్యాయులు చెప్పినటువంటి పాఠ్యాంశాలు సరైన అర్థం చేసుకోకపోవడం జరుగును కావున ఈ నులిపురుగుల నివారణ కోసం కేంద్ర ప్రభుత్వము రాష్ట్ర ప్రభుత్వము సంయుక్తముగా ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఈ ప్రోగ్రామ్ను నిర్వహించబడునని పేర్కొనడమైనది, ప్రతి విద్యార్థినీ విద్యార్థులకు ఆరు నెలలకు ఒకసారి నులుపులను నివారణ కోసము ఆల్బెండజోల్ మాత్రలను మధ్యాహ్నం భోజనం తర్వాత మ్రింగించి నులుపుల నివారణకు తోడ్పడుతారని అదేవిధంగా ప్రతి ఉపాధ్యాయ ఉపాధ్యాయురాలు అందరూ కూడా విద్యార్థినీ విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతను గురించి పరిసరాల పరిశుభ్రత గురించి చేతులు శుభ్రత గురించి ఆరోగ్య విద్య ద్వారా డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మరియు సబ్ యూనిట్ ఆఫీసర్ వివరించడమైనది అనంతరము డాక్టర్ జై వినయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థినీ విద్యార్థులకు ఆల్బెండజోళ్ళు మాత్రలు ప్రాముఖ్యతను గురించి ఈ వివరించడమైనది, కార్యక్రమంలో మండల విద్యాధికాణి ప్రమీలమ్మ మాట్లాడుతూ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు కాలేజ్ ప్రిన్సిపాల్ అందరు కూడా రెండు సంవత్సరాల నుంచి 19 సంవత్సరాల పిల్లలకు అందరి కూడా ఒకే రోజు ఒకేసారి ఈ మాత్రలు మింగించడం వలన నులిపురుగులు ఒకరి నుంచి ఒకరికి వ్యాప్తి చెందకుండా కాపాడుకోవచ్చని చెప్పడమైనది. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి. రాజేష్ కుమార్ డాక్టర్ జె. వినయ్ కుమార్ డాక్టర్.సౌమ్య మండల విద్యాధికారిని డాక్టర్ ప్రమీల శ్రీ చైతన్య ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు,ఉపాధ్యాయులు, బద్వేల్ సబ్ యూనిట్ ఆఫీసర్ టీ నర్సింహారెడ్డి, డిప్యూటీహెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి వెంగయ్య హెల్త్ అసిస్టెంట్ జనార్ధన్, శిరామయ్య మరియు ఆరోగ్య సిబ్బంది లక్ష్మీదేవి ఆశా కార్యకర్తలు విద్యార్థినీ విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు పాల్గొనడం అయినది.



# మీసం మేలేసిన మాజీ ఎమ్మెల్యే రాచమల్లు

**పులివెందులలో ఇంత ఘోరమైన ఉప ఎన్నికలు రాష్ట్రములో ఎప్పుడు జరగలేదు**

**నాలుగు సంవత్సరాల తర్వాత మాకు ఒక అవకాశం వస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి వార్డు మెంబర్లకు కూడా నామినేషన్ వేయలేరు**

**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్ :** ఎర్రగుంట్ల పట్టణంలో ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అక్రమ అరెస్టుకు నిరసనగా రోడ్డు బైఠాయింపు చేసిన సందర్భంలో పొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి మీసం మేలేసి మీడియా సమావేశంలో ఘాటైనా వ్యాక్యాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు సంవత్సరాల తర్వాత మాకు ఒక అవకాశం వస్తే రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో టిడిపి వారు వార్డు మెంబర్లకు కూడా నామినేషన్ వేయలేరని తెలియజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు బుద్ధి నాకు తెలుసు అన్నారు. పులివెందుల ఉప ఎన్నిక ఎంత ఘోరంగా జరిగిందో రాష్ట్రమంతా తెలుసు అన్నారు. ఇంత ఘోరమైన ఏకపక్ష ఎన్నిక భారతదేశంలో ఎక్కడ జరగలేదన్నారు. టిడిపి గుండాలో అరాచకం సృష్టించి ఓటర్లను భయాబ్రంతులు గురి చేశారన్నారు. రాబోవు నాలుగు సంవత్సరాలు తర్వాత ప్రజలు ఓటర్లు మాకు ఒక అవకాశం ఇస్తే అప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలలో టిడిపి వారు నామినేషన్ వేయకుండా చేస్తామన్నారు. ఇదే పోలీసు వ్యవస్థ ఇప్పుడు పనిచేసిన డీఎస్పీలు సీఐల



అందరూ పరిస్థితి ఎంత దారుణంగా ఉంటుందో ఊహించుకోవాలన్నారు. ప్రజలు ఓటర్లు అన్ని గమనిస్తున్నారని అన్నారు.

# పులివెందుల జడ్పీటీసీని ఎన్నికలో విజయం మాదే

**ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకున్నారు**

**జడ్పిటిసి అభ్యర్థి మా రెడ్డి లత రెడ్డి**



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల జడ్పీటీసీని ఎన్నికలో విజయం మాదే నాని పులివెందుల కూటమి జడ్పీటిసి మారెడ్డి లతా రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా పత్రిక ముఖంగా ఆమె మాట్లాడుతూ పులి వెందులలో జడ్పీటిసి ఉప ఎన్నిక పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ప్రజలు తమ ఓటు హక్కును పులివెందుల ప్రజలు స్వేచ్ఛగా వినియోగిం చుకున్నారు. ఓటమి భయంతోనే వైసీపీ వాళ్ళు డ్రామాలు ఆడుతున్నారు. వైసీపీ ప్రలో భాలకు ప్రజలు లొంగలేదు .పులివెందుల జడ్పీటిసి తనను పులివెందుల జడ్పీటిసి అభ్యర్థి మారెడ్డి లతా రెడ్డి గెలవబోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# డ్రగ్స్ భూతాన్ని తరిమికొట్టండి

**విద్యార్థులకు అవగాహన కల్పించిన ఈగల్ సెల్ సిబ్బంది**



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** డ్రగ్స్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని ఈగల్ అధికారులు పేర్కొన్నారు. మంగళవారం 'ఈగల్' ( ఎలైట్ యాంటి నార్కోటిక్స్ గ్రూప్ ఫర్ లా ఎన్ఫోర్స్మెంట్) ఆధ్వర్యంలో కడప నగరంలో జూనియర్ కళాశాల యందు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గంజాయి, ఇతర డ్రగ్స్ కట్టడి చేయడం కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఈగల్ పేరుతో టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. . కళాశాల సమీప ప్రాంతాల్లో గంజా యి మత్తు పదార్థాలు విక్రయాల జరుగుతుంటే వెంటనే 1972 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం అందించాలని సూచించారు. కార్యక్ర మంలో పాల్గొన్న విద్యార్థులకు, అధ్యా పకులు మాదక ద్రవ్యాల నివారణలో భాగస్వా ములవుతామని వారిచేత ప్రతిజ్ఞ చేపించారు, కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ దివ్య దాస్ లెక్చరర్ లు, 'ఈగల్' సెల్ సిబ్బంది పాల్గొన్నారు,

# రైతులకు సబ్సిడీ ద్వారా డ్రోన్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని చెన్నమరాజు పల్లె గ్రామం రైతులకు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి మంగళవారం సబ్సిడీ ద్వారా డ్రోన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను పాటించాలని, పెట్టుబడులు తగ్గించుకుంటేనే లాభాలు పెరుగుతాయని వ్యవసాయ అధికారుల సలహాల మేరకు ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహారక మందులు వాడాలని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి చంద్రానాయక్, లింగాపురం ఏజిఆర్ బ్యాంకు చైర్మన్ సిద్ధారెడ్డి నాగముని రెడ్డి, ఏడిఏ అనిత, వ్యవసాయాధికారి నరహరి, సర్పంచ్ రాజువారి ఆదిలక్షుమ్మ, నాయకులు, గ్రామ రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే మదన్ పార్టీవ దేహాన్ని సందర్శించిన ఎమ్మెల్యే మాధవి



**కడప రూరల్ మేజర్‌న్యూస్ :** రాజంపేట మాజీ శాసనసభ్యులు కసిరెడ్డి మదన్ మోహన్ రెడ్డి ఆకస్మిత మృతి బాధాకరమని ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి హైదరాబాదులోని ఆయన పార్టివ దేహాన్ని మంగళవారం సందర్శించి, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్ధించి, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పిటిసి ఉప ఎన్నిక డ్రోన్ నిఘాలో పూర్తి

**పులివెందుల కమాండ్ కంట్రోల్ సెంటర్ నుండి డి ఐ జి, ఎస్పీ పర్యవేక్షణ**



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పిటిసి ఉప ఎన్నికలు నేపథ్యంలో కర్నూలు రేంజ్ డి.ఐ.జి కోయ ప్రవీణ్ కడప జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్ మంగళవారం పులివెందుల పట్టణంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ నుండి భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ కు అనుసంధానం చేసిన అత్యాధునిక డ్రోన్ కెమెరాలు, సి.సి కెమెరాల ద్వారా ఏకకాలంలో ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. పులివెందుల జెడ్పిటిసి స్థానంలో తుమ్మలపల్లి, నల్లపురెడ్డి పల్లి, ఒంటిమిట్ట జెడ్పిటిసి పరిధిలోని కొత్త మాధవరం, ఒంటిమిట్ట లో పోలింగ్ సరళి పరిశీలించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ వీడియో వాల్ పై విజువల్స్ ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అవాంఛనీయ ఘటనలు జరగ కుండా పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. పోలింగ్ పర్యవేక్షణకు ఒంటిమిట్టలో పోలింగ్ కేంద్రాల వద్ద 24 అత్యాధునిక సి.సి కెమెరాలు, పులివెందుల పోలింగ్ కేంద్రాల వద్ద అత్యాధునిక 15 సి.సి కెమెరాలను ఏర్పాటు చేశారు. పర్యవేక్షణలో అదనపు ఎస్.పి (అడ్మిన్) కె.ప్రకాష్ బాబు పోలీస్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# ప్రశాంత వాతావరణంలో జడ్పిటిసి ఎన్నికలు జరిగాయి

**స్వచ్ఛందంగా ఓటు హక్కు వినియోగించుకున్న గ్రామ ప్రజలు**

**ఎన్ డి ఏ కూటమి నాయకులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపిన మంత్రి సవిత**

**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందుల మండల పరిధిలో జరిగినటువంటి జడ్పిటిసి ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ఎవరు ఓటు హక్కును వారు వినియోగించుకుని ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరిగాయని కూటమి నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు పేరుపేరునా టిడిపి కడప జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా పులివెందుల టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె కూటమి నాయకులు మాట్లాడుతూ జడ్పిటిసి అభ్యర్థి మారేడిలత అత్యధిక మెజారిటీతో ప్రజలు గెలిపించబోతున్నారని, ంపులివెందుల చరిత్రలో ఇటువంటి ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికల జరగడం ఇదే మొదటిసారి అని ఈ గెలుపుతోని నాంది పలుకుతూ రాబోయే ఏ ఎన్నికలలో అయినా టిడిపి జెండాను పులివెందుల నియోజకవర్గంలో ఎగరవేస్తామని, గత వారం రోజులుగా జరుగుతున్నటువంటి పరిణామాలలో వైసీపీ నాయకులే లేనిపోని అల్లర్లు గొడవలు సృష్టించి టిడిపి నాయకుల మీద నెపం మోపడం వంటి కార్యక్రమాలు ప్రజలందరూ చూస్తూనే ఉన్నారని, ఇప్పుడు జరిగిన జడ్పిటిసి ఎన్నికలలో ప్రజలే వారికి బుద్ధి చెప్పారని, జరగబోవు రోజుల్లో కడప జిల్లాలో



వైసిపి కనుమరుగయ్యే రోజులు దగ్గరయి అన్నారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా బిజెపి ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి, పులివెందుల టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి, ఎమ్మెల్యే చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

# మాకు గెలుపు అందించేందుకు ప్రజలు సిద్ధమయ్యారు

### జడ్పిటిసి అభ్యర్థి మారెడ్డి లతారెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల జడ్పిటిసి ఎన్నికల నేపథ్యంలో మండల ప్రజలు తెలుగుదేశం పార్టీకి తమ విలువైన ఓటు వేసి మాకు గెలిపించేందుకు సిద్ధమయ్యారని వాటిలో భాగంగానే జరుగుతున్న జడ్పిటిసి ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి విజయం తధ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం జడ్పిటిసి ఎన్నికల నేపథ్యంలో జరుగుతున్నటువంటి అన్ని ఎన్నికల పోలింగ్ వద్ద జడ్పిటిసి అభ్యర్థి మా రెడ్డి లతా స్వయంగా వెళ్లి ఎన్నికల అధికారులతో సంబంధిత అధికారులతో ఓటింగ్ ప్రశాంతంగా జరుగుతుందా అని అడిగి తెలుసుకుంటూ పర్యవేక్షించారు. అనంతరం ఆమె పత్రిక ముఖంగా మాట్లాడుతూ పులివెందులలో స్థానిక సంస్థల ఎన్నికల్లో 40 ఏళ్ళ చరిత్రలో మొట్ట మొదటి సారి పోలింగ్ ప్రశాంతంగా జరుగుతుందని,ఓటు వేయడానికి వెళ్తున్న మా కార్యకర్తల మీదే దాడి చేసి కార్ ద్వంసం చేశారు .అక్కడ మా ఏజెంట్లను కూర్చోకుండా అడ్డుకున్నారు మేము దగ్గర ఉండీ మా ఏజెంట్లను కూర్చో బెట్టడం జరిగింది. పోలింగ్ బాగా ప్రశాంతంగా జరుగు తుందని పులివెందుల జడ్పీటీసీ అభ్యర్థి మారెడ్డి లతా రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రిన్సిపాల్ ఇందిరాను సస్పెండ్ చేయాలి

### కళాశాల ఇంటర్ ఆర్జెడి సురేష్ బాబుకు విద్యార్థి సంఘాలు వినతి




**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** కడప జిల్లా కమలాపురం నియోజకవర్గం పెండ్లిమర్రి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఇందిరా విద్యార్థులును దాడి చేశారని సస్పెండ్ చేయాలని కోరతూ మంగళవారం కడప నగరంలో ఇంటర్ విద్యా ప్రాంతీయ సంయుక్త సంచాలకులు ఆర్జెడి సురేష్ బాబు కు పిడియస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న,ఏఐఎస్ బి జిల్లా కార్యదర్శి ఎస్. రాజేంద్రప్రసాద్,పిఎస్ యు జిల్లా కన్వీనర్ డి.గోపిలు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.పెండ్లిమర్రి మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులును ప్రార్థన సమయానికి రెండు నిమిషాలు హాజరు కాలేదని సాకుతో లెక్చరర్ సాయిరాం రెడ్డి సహాయంతో ప్రిన్సిపల్ ఇందిరా విద్యార్థులను తమ ఛాంబర్ లోకి పిలిపించుకొని ఇష్టానుసారంగా అసభ్యపదజాలంతో దూషిస్తూ దాడి చేయడం జరిగిందిని, మానవ హక్కుల ఉలంగనే ఈ వ్యవహారం మొత్తం వీడియో కూడా వైరల్ అయి 12 రోజులు కావస్తున్నా,విచారణ కానీ చర్యలు తీసుకోలేదని,ఇలాంటి ఘటనలు జరగకుండా పెండ్లిమర్రి ప్రిన్సిపాల్ ఇందిరా మరియు లెక్చరర్ సాయిరామ్ రెడ్డిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

# అనిబిసెంట్ స్కూల్ మైదానంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** ఈ నెల 15వ తేదీన ఉదయం 07.30 గంటల నుంచి 11.00 గంటల వరకు స్థానిక అనిబిసెంటు మున్సిపల్ హైస్కూలు మైదానంలో డిఫెన్స్ ఎక్స్ సర్వీస్ మెన్ అసోసియేషన్ ప్రొద్దుటూరు డివిజన్ ద్వారా స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు మరియు జాతీయ జెండా వందనం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని డిఫెన్స్ ఎక్స్ సర్వీస్ మెన్ అసోసియేషన్ ప్రొద్దుటూరు డివిజన్ ప్రెసిడెంట్ నేట్ల బాల వీరారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అలాగే గాంధీ రోడ్ లో మహాత్మా గాంధీ విగ్రహం గాంధీ విగ్రహం మరియు టి బి రోడ్ లో సుభాశ్ చంద్ర భోస్ విగ్రహానికి నివాళులు అర్పించడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమానికి సైనికులు,మాజీ సైనికులు మరియు వీర నారీ మణులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

# విద్యార్థుల హక్కులను ఉల్లంఘిస్తున్న ప్రభుత్వాలను రద్దు చేయాలి

### విద్యా రంగంలోని సమస్యలను పరిష్కరించాలి: ఏఐఎస్ఎఫ్ ఏరియా కార్యదర్శి కోగటం షేక్ సాదిక్

**కమలాపురం మేజర్‌న్యూస్ :** కమలాపురం పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ 90వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు నిర్వహించారు. అతిథులుగా ఏరియా కార్యదర్శి నాగేశ్వరువు హాజరై జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కోగటం షేక్ సాదిక్ మాట్లాడుతూ, ఏఐఎస్ఎఫ్ భారతదేశ స్వాతంత్ర్యం మరియు ఈ దేశాన్ని పాలిస్తున్న బ్రిటిష్ శ్వేతజాతీయులకు వ్యతిరేకంగా మన జన్మహక్కు కోసం పోరాడటానికి ఏర్పడిన సంఘం అని అన్నారు. ఆగస్టు 12, 1936న, ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలోని బనారస్ విశ్వవిద్యాలయ విద్యార్థులు విద్యా రంగ సమస్యలను పరిష్కరించడానికి అవిశ్రాంత పోరాటం ప్రారంభించారు మరియు నేటికి ఇది ప్రారంభమై 90 సంవత్సరాలు అయింది. విద్యార్థుల హక్కులను కాలరాస్తున్న జెవిలను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. రాజకీయ పార్టీల అనుమతి లేకుండా విద్యాసంస్థల్లోకి తీసుకువచ్చిన జెవిలు ఎవరి కోసం, ఎవరి ప్రయోజనం కోసం అని వారు ప్రశ్నించారు. ప్రభుత్వ విద్యను కాపాడాలని వారు డిమాండ్ చేశారు. దేశంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం విద్యను కాషాయీకరణ చేయడానికి ప్రయత్నిస్తోందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన వారి చరిత్రను, దేశం కోసం బ్రిటిష్ వారికి బంటుగా పనిచేసిన వారి చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చడాన్ని వారు విమర్శించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎన్డీఏ ప్రభుత్వం విద్యార్థులకు అనేక వాగ్దానాలు చేసి, ఆ వాగ్దానాలను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. మదర్స్ సెల్యూట్ పథకంలో అనేక షరతులు విధించారని, చాలా మంది విద్యార్థులు వాటిని పొందలేదని వారు అన్నారు. ప్రభుత్వ బిసి, ఎస్సీ, ఎస్టీ మైనారిటీ హాస్టల్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని, పెరిగిన



ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు, కాస్మెటిక్ ఛార్జీలను పెంచాలని వారు డిమాండ్ చేశారు. విద్యా సంవత్సరం ప్రారంభమై మూడు నెలలు గడిచినా డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభించకపోవడం దారుణమని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. పేద విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేసే జిఓ నంబర్ 77ను రద్దు చేస్తామని యువగలం పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని వారు డిమాండ్ చేశారు. మన ప్రభుత్వం అధికారంలోకి వస్తే వైద్య విద్యను ప్రైవేటీకరించకుండా జిఓ నంబర్ 107, 108లను రద్దు చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని వారు అన్నారు. విద్యా రంగంలోని సమస్యలను పరిష్కరించడానికి రాబోయే కాలంలో ఎఐఎస్ఎఫ్ మిలిటెంట్ పోరాటాలను నిర్వహించడానికి విద్యార్థి లోకం సిద్ధంగా ఉండాలి అని వారన్నారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షులు రాఘవ, ఉపాధ్యక్షులు మణికంఠ రెడ్డి, సహాయ కార్యదర్శి లు రబ్బాని ,అంజి రెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# బిజెపి మతోన్మాది కార్యక్రమాలు చేపట్టడాన్ని ఖండిస్తున్నాం

### కాంగ్రెస్ నాయకులు నిరసన

**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఈవీఎంలను అడ్డుపెట్టుకుని అధికారంలోకి వచ్చి మతోన్మాద చర్యలు చేపట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ నేతలు సత్తార్, జాకిర్ ఖాన్, ఆసిఫ్ ఖాన్ లు మండిపడ్డారు.ఈవీఎం అక్రమాలపై పోరాటం చేస్తున్న రాహుల్‌గాంధీ అరెస్టు చేయడంపై ఆ పార్టీ నేతలు ర్యాలీ నిర్వహించి తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లో జరిగిన అవకతవకలపై. బీజేపీ ప్రభుత్వం చేసిన ఆకృతంపై ఢిల్లీలో 300 మంది ఎంపీలు ఎన్నికల కమిషన్ కార్యాలయం వద్దకు నిరసన తెలిపేందుకు వెళుతుంటే రాహుల్ గాంధీని అరెస్టు చేయడం దారుణమన్నారు. దీనికి భారతదేశంతోపాటు యావత్ ప్రపంచం వ్యతిరేకిస్తోందన్నారు. రాహుల్‌గాంధీ ఎన్నికల్లో బీజేపీకి ఎన్నికల కమిషన్ సహాయ పడిందో పవర్ సవివరంగా వివరించారన్నారు. జీరో జీరో, ఎక్స్‌వైజెడ్ పేర్లతో ఓట్లు వేసుకున్న విధానాన్ని తెలియజేయడం బీజేపీ నేతలు సహించలేకున్నారన్నారు. ఎన్నికలు ముగిసిన తర్వాత 20 రోజులే ఈవీఎంలోని డిజిటల్ సమాచారాన్ని తొలగించడం దారుణమైన అంశమన్నారు. దొడ్డిదారిన, అన్యాయం, అక్రమాలతోనే బీజేపీ ప్రభుత్వం దొడ్డిదారిన అధికారంలోకి




రావడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అమెరికా లాంటి అభివృద్ధి చెందిన దేశాలే ఈవీఎం స్థానంలో బ్యాలెట్ పేపర్ ద్వారా ఎన్నికలు నిర్వహిస్తున్న తరుణంలో మన దేశంలో కూడా ఈవీఎంల స్థానంలో బ్యాలెట్‌బాక్సుల ద్వారా ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఎన్నికల కమిషన్ రాహుల్‌గాంధీ అడిగిన సమాచారాన్ని ఇవ్వాలని, ఎన్నికల అక్రమాలపై సీబీఐ లేదా సుప్రీం కోర్టు జడ్జిలచేత విచారణ చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

### ఆర్టీసీ డిపో గేట్ వద్ద జాతీయ మజ్దూర్ యూనిట్ అసోసియేషన్ అధ్వర్యంలో ధర్నా

**బద్వేల్ మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలిఅని మంగళవారం ఆర్టీసీ డిపో గేట్ వద్ద జాతీయ మజ్దూర్ యూనిట్ అసోసియేషన్ అధ్వర్యంలో పెండింగ్‌లో ఉన్న ఆర్టీసీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ కన్వీనర్ ఏపీ ఎన్‌జీజీవో బద్వేల్ తాలూకా అధ్యక్షుడు టి.నరసింహారెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పెండింగ్ లో నున్న నాలుగు డి ఎ లని రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తక్షణమే చెల్లించలన్నారు . అదేవిధంగా ఆర్టీసీ కార్మికులకు ఐ.ఆర్ ప్రకటించాలన్నారు . విశాఖ స్టీల్ ప్లాంట్ డిపో తరలించడం వెంటనే ఆపాలి అన్నారు. సుమారు సంస్త లో ఎనిమిది వేళ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని వెంటనేఖాళీలు లను భర్తీ చేయాలన్నారు ఆర్టీసీ సంస్థలోడైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వార బర్తీ చేయాలన్నారు. గ్యారేజ్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. జాతీయ మజ్దూర్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ జనార్ధన్ రావు మాట్లాడుతు గత నాలుగు సంవత్సరాలుగా ఆగిపోయిన ప్రమోషన్ లను వెంటనే కలిపించాలన్నారు. ఉద్యోగులకు అనరోగ్య సెలవులలో పూర్తి జీతం చెల్లించాలన్నారు. ఈ హెచ్ ఎస్ స్థానం లో పాత వైద్య విధానాన్ని పునరుద్ధరించాలన్నారు. అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఆర్టీసీ సంస్థ ద్వార వేతనాలని చెల్లిం చాలన్నారు.




తీవ్రమైన అనరోగ్యలతో బాధపడుతున్న ఉద్యోగులను ఓడీ లుగా పరిగనించలన్నారు . పై సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారు ప్రభుత్వంపై డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు శివరామిరెడ్డి మజ్దూర్ యూనియన్ నాయకులు చిన్నప్పరెడ్డి, చంద్రయ్య , శ్రీధర్ , సుమారు రెండు వందల మందికి పైగా కార్మికులు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ధర్నాలో పాల్గొనడం జరిగింది

# కే. యస్. ఆర్. యమ్ కాలేజీలో కార్పొరేట్ శిక్షణపై ప్రేరణాత్మక ప్రసంగం



**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** కడప నగరంలోని కే. యస్. ఆర్. యమ్. ఇంజినీరింగ్ కళాశాలలో ఫస్ట్ ఇయర్ బి. టెక్ విద్యార్థుల ఇండక్షన్ ప్రోగ్రామ్‌లో భాగంగా, ఆగస్టు 12, 2025న యస్. జే.బ్లాక్ సెమినార్ హాల్లో "కార్పొరేట్ శిక్షణ"పై ప్రత్యేక సెషన్ జరిగింది. ఈ కార్యక్రమంలో అనుభవజ్ఞుడైన కార్పొరేట్ ట్రైనర్, పరిశ్రమ నిపుణుడు శ్రీ చంద్ర శేఖర్ గొల్లపూడి ప్రధాన అతిథిగా పాల్గొన్నారు. దాదాపు 250 మంది విద్యార్థులకువృత్తిపరమైన ప్రపంచం అంచనాలు, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, పని నీతి, సమయ నిర్వహణ, నిరంతర అభ్యాసం ప్రాముఖ్యత వంటి అంశాలపై ఆయన విలువైన సూచనలు అందించారు. ప్రశ్నోత్తరాల రూపంలో సాగిన ఈ సెషన్‌లో విద్యార్థులు చురుకుగా పాల్గొని భవిష్యత్ పరిశ్రమ సవాళ్లకు ఎలా సిద్ధం కావాలో ఆచరణాత్మక మార్గదర్శకత్వం పొందారు. ఈ కార్యక్రమానికి హెచ్ అండ్ ఎస్ విభాగం హెచ్ఓడీ డాక్టర్ వి. రామ చంద్రారెడ్డి, ఇండక్షన్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్లు డాక్టర్ టి. రమేష్ బాబు, ఎం. మేరీ జాస్మిన్ మరియుఅధ్యాపకులు హాజరై ప్రసంగాన్ని అభినందించారు. ఫస్ట్ ఇయర్ బి.టెక్ ఇండక్షన్ ప్రోగ్రామ్ కమిటీ సమన్వయంతో నిర్వహించిన ఈ సెషన్ విద్యార్థుల విద్యా ప్రయాణాన్ని వృత్తిపరమైన లక్ష్యాలతో సమలేఖనం చేసుకోవడంలో ఒక కీలక అడుగుగా నిలిచింది.

# 15న కల్వరి టెంపుల్ మెగా యూత్ ఫెస్ట్



కడప ఎడ్యుకేషన్ (మేజర్‌న్యూస్) : ఈ నెల 15 వతేదీన కల్వరి టెంపుల్ ఆద్వర్యంలో ఎర్రముక్కు పల్లె భాకరా పేట రైల్వే గేటు దగ్గర విశ్వనాథ పురంలోని ఎస్ ఎల్ ఎన్ ఫంక్షన్ హాలులో ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు యూత్ మెగా ఫెస్ట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో దైవ జనులు, అంతర్జాతీయ ప్రసంగీకులు బ్రదర్ సతీష్ కుమార్, దైవ సేవకులు ఎస్ ఐ బెంజమిన్, అరుణ్ శామ్యూల్ ముఖ్య అతిథులుగా పాల్గొని వాక్య పరిచర్య చేస్తారని చెప్పారు. దీనికి ప్రభువు పేరిట షాలోమ్ అందరినీ సాదరంగా ఆహ్వానిస్తున్నట్లు తెలి పారు. అందరూ కుటుంబ సభ్యులు,తమ బంధువులు, స్నేహితుల తో కలసి అందరు తప్పక పాలుపం చుకోవా లని ప్రేమపూర్వకంగా ఆహ్వానిస్తు న్నామని, అలాగే దేవుని ఆశీర్వాదాలు పొందుకో వాలని మనవి చేస్తున్నామని చెప్పారు, ప్రార్థన కొరకు 80081 00299 కు పోన్ చేయాలని కోరారు.

# శ్రీ వీరబ్రహ్మేంద్ర జూనియర్ కళాశాలలో నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం




**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ :** బ్రహ్మంగారిమఠం స్థానిక శ్రీ వీరబ్రహ్మేంద్ర జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కళాశాల కరస్పాం డెంట్ డియల్ రవీంద్రారెడ్డి మేనేజింగ్ డైరెక్టర్ ఎస్ కే వల్లి ఆదేశాల మేరకు కళాశాల ప్రిన్సిపల్ ముండ్లపాటి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా కళాశాలలో విద్యార్థి విద్యార్థులకు నులిపురుగుల నిర్మూలన కొరకై స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది చేత నులిపురుగుల నివారణ మాత్రలను పంపిణీ వారిచే మ్రింగించారు ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ ముడియం గురు స్వప్న మాట్లాడుతూ నులిపురుగుల నివారణ మాత్రలను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తీసుకోవాలని నులిపురుగుల ద్వారా వ్యక్తులలో ఎదుగుదలలో ఆటంకం ఏర్పడడం అధిక రక్తహీనత ఆకలి మందగించడం శరీరం నీరసం ఆందోళన కలగడం అధిక విరోచనాలు వాంతులు కావడం జరుగుతుందని సరైన అభివృద్ధి జరగదని ఇవి రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని చేతులు గోళ్లను శుభ్రం చేసుకోవడం స్వచ్ఛమైన శుభ్రంగా ఉన్న మంచినీటిని సేవించడం శుభ్రంగా ఉన్న ఆహారం సేవించడం ఆహారాన్ని ఎప్పుడు కప్పి ఉంచడం కూరగాయలను ఆకుకూరలను శుభ్రమైన నీటితో శుభ్రం చేసి వాడడం మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం బయట ప్రదేశాల్లో తిరిగే సమయంలో పాదాలకు సురక్షితమైనటువంటి చెప్పులను వేసుకోవడం చేయాలన్నారు ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది లక్ష్మి ,నరసమ్మ, కళాశాల అధ్యాపకులు బాలసుబ్బయ్య శారద, వీరలక్ష్మి విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు

# గ్రంథాలయ పితామహుడు డాక్టర్ ఎస్.ఆర్.. రంగనాథన్

## ఆచార్య జి. పార్వతి



**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** గ్రంథాలయంలో పుస్తకాల వర్గీకరణకు సి.సి.(కోలోన్ క్లాసిఫికేషన్) ప్రక్రియను తీసుకొచ్చిన గ్రంథాలయ పితామహుడు డా.ఎస్.ఆర్.రంగనాథన్ అని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య జి.పార్వతి పేర్కొన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం మంగళవారం ఎస్.ఆర్.రంగనాథన్ జయంతి సందర్భంగా 'గ్రంథపాలకుల దినోత్సవాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ముందుగా సంచాలకులు, సిబ్బంది కలసి ఎస్.ఆర్.రంగనాథన్ చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు. ఆ తర్వాత ఆచార్య జి.పార్వతి మాట్లాడుతూ డా.ఎస్.ఆర్.రంగనాథన్ మద్రాసులో 1927వ సంవత్సరంలో జరిగిన 4వ అఖిల భారత పౌర గ్రంథాలయ మహాసభ పూర్తయ్యాక మద్రాసు గ్రంథాలయ సంఘాన్ని స్థాపించేందుకు సహకరించారన్నారు. సంఘ కార్యదర్శిగా ఎన్నికై అనితర సామాన్యమైన కృషి చేశారన్నారు. సహాయ పరిశోధకులు డా? చింతకుంట శివారెడ్డి మాట్లాడుతూ స్వాతంత్రోద్యమంలో గ్రంథాలయాలు క్రియాశీలక పాత్ర పోషించాయన్నారు. ఉద్యమానికి అయ్యంకి వెంకటరమణయ్య, రంగనాథన్ తదితరులు సమిధలుగా మారారన్నారు. గ్రంథాలయంలో పుస్తకాలను పాఠకులకు సులభంగా అందించేలా నూతన ఒరవడిని తీసుకొచ్చిన ఘనత రంగనా థన్‌దేనన్నారు. గ్రంథాలయ సహాయకులు ఎన్.రమేష్ రావు మాట్లాడుతూ బెనారస్ విశ్వవిద్యాలయంలోని లక్ష పుస్తకాలను రంగనాథన్ వర్గీకరించడం విశేషమన్నారు. 'గ్రంథాలయ పంచశీల సూత్రాలకు' ఆద్యుడు రంగనాథన్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్లు ఆర్.వెంకటరమణ, ఎం.మౌనిక, సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు..

# యువత ఉన్నత ఆశయాలను సాధించాలి

## డాక్టర్ ఉదయ్ కిరణ్




**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణంలోని లయోలా డిగ్రీ కళాశాలలో నేడు అంతర్జాతీయ యువత దినోత్సవం సందర్భంగా కళాశాల యాజమాన్యం ఆదేశాల మేరకు కళాశాలలోని జంతుశాస్త్ర విభాగ హెచ్.ఓ.డి డాక్టర్ ఉదయ్ కిరణ్ అంతర్జాతీయ యువత దినోత్సవం వేడుకలను నిర్వహించారు. యువత పట్ల వారి భవిష్యత్ గురించి , వారి ఎదుగుదల గురించి, నైపుణ్యం గురించి, వారి ఎదుగుదల గురించి వివరించారు. కార్యక్రమానికి స్కౌట్స్ అండ్ గైడ్స్ స్కౌట్ మాస్టర్ అహమ్మద్ హాజరై యువత పట్ల తీసుకోవలసిన ఆలోచనల పట్ల, కోర్సుల గురించి, భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో కళాశాల సిబ్బంది శ్రీమతి కళ్యాణి, గంగా దేవి, సుజిత మరియు విద్యార్థులు పాల్గొన్నారు...

# సి ఎస్ ఎస్ ఆర్ కళాశాలలో ఘనంగా గ్రంధాలయ దినోత్సవ వేడుకలు

## ప్రిన్సిపాల్ డాక్టర్ జి వినోద్ కుమార్



**కమలాపురం మేజర్‌న్యూస్ :** గ్రంథాలయ దినోత్సవం సందర్భంగా కమలాపురంలోని సిఎస్ఎస్ఆర్ ఎస్ ఆర్ ఆర్ ఎం డిగ్రీ పీజీ కళాశాలలో డాక్టర్ ఎస్ ఆర్ రంగనాథన్ గ్రంథాలయానికి ఆయన చేసిన సేవకు ప్రతిఫలంగా ఆయన జయంతిని గ్రంథాలయ దినోత్సవంగా ప్రతి సంవత్సరం ఆగస్టు 12న జరుపుకుం టున్నామని ప్రిన్సిపల్ డాక్టర్ వినోద్ కుమార్ తెలియజేశారు. గ్రంథాలయాధికారి హేమ సుందరి మాట్లాడుతూ గ్రంథాల యలు ఆధునిక దేవాలయాలు అని చెపుతూ ఉంటాము, పాటకులకు అవసర మైన పుస్తకాలు అందించడంలో కీలకంగా వ్యవహారిస్తారు. ఆ అవకాశం స్టూడెంట్స్ సద్వినియోగం చేసుకోవాలి అని చెప్పారు పుస్తక పఠనం గురించి అందరూ బాగా అలవాటు చేసుకోవాలని చెప్పడం జరిగింది. గ్రంథాలయం లోకి ప్రవేశించిన పాఠకుని మనసుని వికసింప చేసేవే గ్రంథాలని గ్రంథాలయాధికారి విజయ భారతి తెలిపారు. ఈ సందర్భంగా అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని డాక్టర్ ఎస్ ఆర్ రంగనాథన్ చిత్రపటానికి పూలమాలవేసి కార్యక్రమాన్ని ఘనంగా జరిపారు.

# తక్షణమే పీఆర్సీ కమిషన్‌ను ఏర్పాటు చేయాలి

## ఎన్.ఎం.యు.ఏ నాయకుల డిమాండ్



**కథప టౌన్, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వపరంగా సంస్థ పరంగా ఏపీఎస్ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోరుతూ సోమవారం ఎన్.ఎఝ.యు.ఏ ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ గేట్ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్.ఎం.యు.ఏ రీజనల్ ప్రెసిడెంట్ కె.ఎస్ దాస్, డిపో ప్రెసిడెంట్ తొండలదిన్నె జయరాం లు మాట్లాడుతూ తక్షణమే పీఆర్సీ కమిషన్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వేతన సవరణ అయిపోయి ఇప్పటికే రెండు సంవత్సరాలు పూర్తయినందున వెంటనే ఐఆర్ ప్రకటించాలన్నారు. గవర్నర్ పేట -2 డిపో కు చెందిన 4.15 ఎకరాల స్థలాన్ని లులు సంస్థకు బదలాయిస్తూ ప్రభుత్వం ఇచ్చిన జీవో ను ఉపసంహరిం చుకోవాలని డిమాండ్ చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ డిపో తరలించడాన్ని ఆపాలన్నారు. జోనల్ సంయుక్త కార్యదర్శి కోడూరు సుబ్బారావు, డిపో అసిస్టెంట్ సెక్రటరీలు ఎం.నాగరాజు,డిపిబి సుబ్బయ్య లు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న నాలుగు లను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. రిటైర్ అయిన ఉద్యోగులకు గ్రాట్యుటీ ,టెర్మినల్ ఎన్ క్యాష్మెంట్ మొదలైన చెల్లింపులు తక్షణమే చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సుమారు 8 వేల ఖాళీలను డైరెక్ట్ రిక్రూట్మెంట్ ద్వారా భర్తీ చేయాలని వెంటనే ఆ దిశగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏపిపిటిడి ఎన్.ఎం.యు.ఏ సంయుక్త కార్యదర్శులు జి.వై.వి.ఆర్ రెడ్డి, శ్రీనివాస రెడ్డి, మహేష్, జబ్బార్ వల్లీ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
KADAPA కడప జిల్లా
బుధవారం
13 ఆగస్టు 2025

# ప్రజాస్వామ్యం తలదించుకునేలా కూటమి ప్రభుత్వం చర్యలు

## ఓటమి భయంతోనే వైసీపీ నాయకుల అరెస్టులు

## పులివెందుల ఒంటిమిట్ట జడ్పిటిసి ఉప ఎన్నికలలో కూటమి అరాచకాలు

## వైయస్సార్సీపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి షేక్ ఇస్మాయిల్..



**కమలాపురం మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతుంది అనడానికి నిదర్శనం పోలీసులను అడ్డం పెట్టుకొని పోలింగ్ జరపడం అని వైయస్ ఆర్సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి షేక్ ఇస్మాయిల్ అన్నారు, ఈ సందర్భంగా విలేకరులతో ఆయన మాట్లాడుతూ పులివెందల ఒంటిమిట్ట జడ్పిటిసి ఎన్నికలలో ఓటమి భయంతోనే వైసీపీ నాయకులను అరెస్టులు చేశారన్నారు, ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డిని బలవంతంగా ఇంట్లో ఉన్న వ్యక్తిని అరెస్టు చేసి ప్రజాస్వామ్యం తలదించుకునేలా చేశారన్నారు, తెల్లవారుజామున అరెస్టు చేసి వందల మంది పోలీసులతో ఎంపీని పలు పోలీస్ స్టేషన్ల వైపు తిప్పుతూ ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేశారన్నారు, స్థానిక ఓటర్లను ఓట్లు వేసేందుకు వెళ్లకుండా పోలీసులను అడ్డుపెట్టుకొని దుర్మార్గానికి పాల్పడడం కూటమి ప్రభుత్వానికి సాధ్యమైంది అన్నారు, ఇదే రోజులు కొనసాగవ్ ప్రజలు అన్నీ గమనిస్తున్నారు అని తెలిపారు, ఇలాంటి ప్రభుత్వాన్ని దేశ చరిత్రలో ఎప్పుడు చూడలేదని



పేర్కొన్నారు, ఎంపీ అరెస్టును ఆపేందుకు వచ్చిన వైసిపి జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డిని, మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ భాషను కూడా అడ్డుకోవడం అరెస్టుకు పాల్పడడం పోలీసులు ప్రజాస్వామ్యాన్ని అపస్యం చేశారన్నారు..

# జాతీయ డీవార్మింగ్ డే కార్యక్రమంలో డాక్టర్ ప్రసన్న కుమార్



**లింగాల మేజర్‌న్యూస్ :** లింగాల మండలంలోని మంగళవారం ఇప్పట్ల సమీపాన ఉన్న గురుకుల పాఠశాలలో మరియు ఎంపీపీ స్కూళ్లలో లింగాల విద్యాధికారి డాక్టర్ ప్రసన్నకుమార్, మరియు డాక్టర్ గౌతమి,జాతీయ డీవార్మింగ్ డే కార్యక్రమంలో పాల్గొన్నారు. డాక్టర్ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ మండలం లోని అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలు జూనియర్ కళాశాలలు, ఐటీఐ కళాశాలలు (6-19 సంవత్సరాలు) మరియూ అంగన్ వాడీ కేంద్రంలో (3-5)ఉన్నటువంటి , అలాగే ఇంటివద్ద ఉండే 6 నెలల నుంచి 3 ఏళ్లు చిన్న పిల్లలకు, ఆల్బెండజోల్ మాత్రలు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, టీచర్స్, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన డిఎంఓ



**బ్రహ్మంగారి మఠం మేజర్‌న్యూస్ :** జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా బి మఠం ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును జిల్లా మలేరియా అధికారి మనోరమ సందర్శించి అనంతరం నరసన్న పల్లె ప్రాథమిక పాఠశాల మరియు అంగన్వాడి సెంటర్స్ దర్శించి ఆల్బెండజోల్ టాబ్లెట్స్ పిల్లలకి పంపిణీ చేశారు అనంతరం వాటిపై అరా తీసి ప్రతి ఒక్కరూ అల్బెండజో ల్ మాత్రలు వేసుకునవలెనని తద్వారా రక్తహీనత ఏర్పడదని ఎవరైనా మిగిలి ఉన్నట్లయితే 20వ తేదీ మాస్ ఆఫ్ ది డే కార్యక్రమంలో వేయవలెనని వ్యక్తిగత పరిశుభ్రత పాటించవలెనని తగిన సూచనలు సలహాలు ఇవ్వడమైనది ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ ఎస్ పుష్పరాజు ఏఎన్ఎంలు విజయలక్ష్మి జోష్న ఆశాలు పాల్గొనడం అయినది.

# పోలీసులా ? పక్కా పార్టీ ఏజెంటు లా !



**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** మన రాష్ట్రంలో ఏ పార్టీ గెలిచినా తమ వ్యక్తిత్వ కక్ష సాధింపులకు, వయక్తిత్వ ప్రయోజనాల కోసం పోలీసులను ఏజెంటు లా వాడుకోవడం దుర్మార్గమని మధు రెడ్డి ఆవేదన వ్యక్తం చేసారు.ఈ రోజు జరిగిన జడ్పీటీసీ ఎన్నికలు ఒక ఉదాహరణ అని తెలియచేసారు. నాయకులను గృహ నిర్బంధం చేసి అరెస్టు చేయడం దేనికి సంకేతమని ప్రశ్నించారు. ఓట్లు కూడా వేయనీయకుండా ప్రజలను అడ్డుకొని భయభ్రాంతులకు గురిచేసిన పోలీసులు ఎవరి ఒత్తిడి వల్ల చేస్తున్నారనేది ప్రజలు గమనించాలన్నారు.మన దేశంలో ప్రజాస్వామ్యం ఉందా అనే ప్రశ్నకు సమాధానం కోసం వెతుక్కునే పరిస్థితి లో ఈ రోజు మనమున్నాం. వ్యవస్థలు పార్టీలతో ప్రభుత్వాలతో నాయకులతో సంభందం లేకుండా పక్షపాత ధోరణి లేకుండా స్వతంత్రంగా పని చేసినప్పుడే ప్రజా స్వామ్యం బ్రతుకుతుంది మరియు ప్రజల్లో నమ్మకం కలుగుతుంది.దేశ స్థాయిలో దొంగ ఓట్లతో గెలుస్తున్నారు మరో వైపు అధికార దుర్వినియోగం చేస్తూ పోలీసులను వాడుకొని ఒక భయంకర వాతావరం సృష్టిస్తున్నారు 2004 నుండి 2014 వరకు పది సంవత్సరాలు పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ దొంగ ఓట్లతో గెలవాలి అని అనుకోని ఉంటే 2014 లో బీజేపీ ప్రభుత్వం అధికారంలో వచ్చేదా అని ప్రశ్నించారు. మన దేశం కేవలం పేరుకు మాత్రమే ప్రజాస్వామ్య దేశం, ఆచరణలో నియంత పాలనను తలపిస్తుందని ఆవేదన వ్యక్తం చేసారు.ప్రజలు ఓటు వేశామని సంతృప్తి పడుతున్నారు కానీ ఎన్నికల ఫలితం ఓట్లు దొంగతనం చేసే వారి ఆఫీసుల్లో నిర్ణయిస్తున్నారనే విషయం ప్రజలు గమనించాలి.

# సంకష్టహర చతుర్థి సందర్భంగా ప్రత్యేక పూజలు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** సంకష్ట హర చతుర్థి సందర్భంగా మంగళవారం స్థానిక వైఎంఆర్ కాలనీ లోని అవధూత దత్త పీఠం వారి శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానంలో వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయక స్వామికి ప్రత్యేక గోక్షీర, పంచామృత అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అదే విధంగా శ్రీ గణపతి, సుబ్రహ్మణ్య, నవగ్రహ హోమం, పూర్ణాహుతి తదుపరి శ్రీ గణపతి స్వామివారికి విశేషంగా పంచామృ తాభిషేకం, అలంకరణ అర్చన, వ్రత కథ హారతులు నిర్వహించారు.

# జాతీయ నులిపురుగుల నివారణా దినోత్సవం

### చింతకొమ్మదిన్నెలో అల్బెండజోల్ మాత్రల పంపిణీ



**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** జాతీయ నులిపురుగుల నివారణా దినోత్సవం సందర్భంగా నేడు చింతకొమ్మదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ-ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, ఉన్నత విద్యాసంస్థల్లో 1 సంవత్సరం నుంచి 19 సంవత్సరాల వయస్సు గల విద్యార్థులకు అల్బెండజోల్ 400 మిల్లీగ్రాముల మాత్రలు పంపిణీ చేశారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డా. రాఘవేంద్ర తెలిపారు ప్రకారం 1-2 సంవత్సరాల పిల్లలకు అర్ధ మాత్ర, అంతకుమించిన వయస్కులకు పూర్తి మాత్రను మధ్యాహ్న భోజనానంతరం ఇచ్చారు. ఈ రోజు గైర్హాజరైన వారికి ఆగస్టు 20న రెండవ దఫా మాత్రలు ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమానికి మద్దతు తెలిపిన మండల అభివృద్ధి అధికారి, విద్యా శాఖ, స్త్రీ- శిశు సంక్షేమ శాఖ అధికారులు, వైద్య సిబ్బంది, ఆశా మరియు అంగన్వాడీ కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. చింతకొమ్మదిన్నె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమానికి మండల వైద్యాధికారిణి శ్రీమతి రమాదేవి ముఖ్య అతిథిగా, రాష్ట్రీయ బాల్ స్వాస్థ్య కార్యక్రమం నోడల్ పర్సన్ శ్రీ పఠాన్ జమీర్ హాజరై విద్యార్థులకు మాత్రలు వేశారు. ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి శోభారాణి పర్యవేక్షణలో, ఆరోగ్య కేంద్ర పర్యవేక్షకుడు జనార్ధన్, సి.హెచ్.ఓ స్రవంతిలక్ష్మి, ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ యువజన దినోత్సవం వేడుకలు

### స్టెప్ కార్యనిర్వాహ అధికారి. సి. సాయి గ్రేస్




**కమలాపురం మేజర్‌న్యూస్ :** కమీషనర్, యువజన సర్వీసుల శాఖ, విజయవాడ వారి ఆదేశాల మేరకు మంగళవారం మదర్ థెరీసా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కమలాపురం నగర పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నందు "అంతర్జాతీయ యువజన దినోత్సవం" వేడుకలు ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్టెప్ ముఖ్య కార్యనిర్వహణాధికారి, సి. సాయి గ్రేస్, రిటైర్డ్ డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ డాక్టర్?. గుణశేఖర్ కళాశాల ప్రిన్సిపాల్ డి.సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్టెప్, ముఖ్య కార్యనిర్వహణాధికారి, సి. సాయి గ్రేస్ మాట్లాడుతూ,యువత సమస్యలను అంతర్జాతీయ సమాజం దృష్టికి తీసుకురావడానికి మరియు నేటి ప్రపంచ సమాజంలో భాగస్వాములుగా యువత సామర్థ్యాన్ని జరుపుకోవడానికి ప్రతి సంవత్సరం ఆగస్టు 12"న అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని జరుపుకుంటారు. 1991లో ఆస్ట్రియాలోని వియన్నాలో ఐక్యరాజ్యసమితి వ్యవస్థ యొక్క ప్రపంచ యువజన వేదిక యొక్క మొదటి సెషన్ కోసం సమావేశమైన యువకులు అంతర్జాతీయ యువజన దినోత్సవం కోసం ఆలోచనను ప్రతిపాదించారు అని తెలిపారు. అనంతరం రిసోర్స్ పర్సన్, గుణశేఖర్ మాట్లాడుతూ, యువజన సంస్థల భాగస్వామ్యంతో ఐక్యరాజ్యసమితి యువజన నిధికి మద్దతు ఇవ్వడానికి, ముఖ్యంగా నిధుల సేకరణ మరియు ప్రచార ప్రయోజనాల కోసం అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని ప్రకటించాలని ఫోరం సిఫార్సు చేసింది అని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డి. సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ, ఇటువంటి కార్యక్రమాల వలన యువత ఎంతో నేర్చుకుంటారని, స్టెప్ వారు ఇటువంటి కార్యక్రమాలు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మదర్ థెరిసా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జూటూరు విజయ్ కుమార్ కళాశాల అధ్యాపకులు డాఎం వెంకటేశ్వర్లు, ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఆఫీసర్ సి.మధు, 200 మంది కళాశాల విద్యార్థిని విద్యార్థులు, యువజన సంఘ సభ్యులు, అధ్యాపక బృందం మరియు స్టెప్ సిబ్బందిపాల్గొన్నారు.